క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్

19-10-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక: 209

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ..

దర్శనానికి గంటల తరబడి నిరీక్షణ

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లు

సర్వదర్శనానికి 12 నుంచి 13 గంటల సమయం

రూ.300 ప్రత్యేక దర్శనానికి 3 నుంచి 5 గంటలు

శనివారం 83 వేల మందికి పైగా శ్రీవారి దర్శనం

3లో

కాలేజీల్లో ఈవెంట్ కల్చర్!

గ్లామర్ షోలు, లైటింగ్ హంగామాతో వ్యాపార మార్గంగా మార్చుకుంటున్న యాజమాన్యాలు

నాదర్గుల్ ఘటనతో ఆందోళనలో తల్లిదండ్రులు



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : తెలంగాణలో దాండియా ఈవెంట్ ఓ విద్యార్థిని ప్రాణాన్ని బలిగొనడం ఆందోళన కలిగిస్తోంది. కళాశాలల్లో గ్లామర్, లైటింగ్, డీజే హోర్తో కూడిన దాండియా ఈవెంట్ల సంస్కృతి విషాదాలకు కారణం అవుతున్నాయి. నాదర్గుల్ లోని ఎం వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో సంగమం 2026 పేరుతో నిర్వహించిన దాండియా

- మిగతా 2వ పేజీలో



ఏపీలో కాంగ్రెస్ బోణీ!

చీరాల మున్సిపాలిటీని కైవసం చేసుకునేందుకు గట్టి ప్రయత్నం

పక్కా వ్యూహంతో అడుగులు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్


ఇక్కడ వైసిపికి మూడో స్థానం?



క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీలో కాంగ్రెస్ అనూహ్యంగా పుంజుకునే పరిస్థితి కనిపిస్తోంది. మీరు చదివింది నిజమే. మున్సిపల్ ఎన్నికల్లో ఓ చోట

మరోసారి సెంటిమెంట్ అస్త్రాలను బయటకు తీస్తోంది భారత రాష్ట్ర సమితి. నీటి పంపకాలకు సంబంధించి ఏపీ పై నిష్మూరం ఆడడం ప్రారంభించింది. దక్షిణాది రాష్ట్రాల నీటి అవసరాలను తీర్చేందుకు.. వర్షాకాలంలో సముద్రం పాలవుతున్న నీటిని వాడుకునేందుకు ప్రతిపాదించిన నదుల అనుసంధాన ప్రక్రియ పై వ్యతిరేకత వ్యక్తం చేస్తోంది. గులాబీ పార్టీ అగ్రనేతల్లో ఒకరైన హరీష్ రావు ఇప్పుడు చేస్తున్న ప్రకటనలు మాత్రం అభ్యంతరకరంగా ఉన్నాయి.

- మిగతా 2వ పేజీలో



బీఆర్ఎస్ నీటి అస్త్రం!

నదుల అనుసంధాన ప్రక్రియపై హరీష్ రావు అభ్యంతరం

చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలపై ఫైర్

రాజకీయ ప్రయోజనాల కోసమే నన్న అనుమానం

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: ఎల్ నినో వంటి క్లిష్టమైన ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ.. గోదావరి నది నుంచి వేలాది టీఎంసీలు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఈ క్రమంలో కేవలం 200 నుంచి 300


3లో

తెలంగాణలో కరెంటు సంక్షోభం!

ముందే గుర్తించడంలో ప్రభుత్వం విఫలం

అధికారులను బాధ్యులు చేసి తప్పించుకోవడం పై విమర్శలు

నిర్వహణ లోపాన్ని సరిదిద్దుకోకపోతే మూల్యం తప్పదు




క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తెలంగాణలో కరెంటు సంక్షోభం తీవ్రతరం అవుతోంది. కానీ ప్రభుత్వ వాదన వేరేలా ఉంది. ప్రభుత్వం సమస్యలకు పరిష్కారాల కంటే.. అందుకు గల కారణాలు వెతకడానికి ఎక్కువగా ప్రయత్నిస్తుండడం విమర్శలకు గురిచేస్తోంది. అప్రకటిత విద్యుత్ కోతలు, సరఫరా లో తలెత్తుతున్న సాంకేతిక లోపాలపై అధికార కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయి. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ చీఫ్ ఇంజనీర్ ను సస్పెండ్ చేయడం, ప్లాంట్ లో ఉత్పత్తి నిరంతర

- మిగతా 2వ పేజీలో

స్థానిక ఎన్నికల బహిష్కరణ!?



మున్సిపల్ ఎన్నికల్లో తేడా కొడితే అంతే

ప్రాదేశిక, పంచాయితీ ఎన్నికల నుంచి తప్పుకునేందుకు వైసీపీ నిర్ణయం

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: స్థానిక సంస్థల ఎన్నికలను వైసీపీ బహిష్కరిస్తుందా? ఆ పార్టీ అదే ఆలోచనతో ఉందా? అందుకే కేంద్ర బలగాలను పంపించాలని కోరుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. తాజాగా మున్సిపల్ ఎన్నికలపై మాట్లాడారు ఆ పార్టీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి. రాష్ట్ర ఎన్నికల సంఘం పూర్తిగా విఫలమైందని..


- మిగతా 2వ పేజీలో

మహాభాగ్యనగరం ఖాళీ!

దసరాకు సొంత గ్రామాలకు నగరవాసులు

రైల్వే స్టేషన్లు, బస్ కాంప్లెక్స్ లు కిటకిట

రైల్వే తో పాటు తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : మహాభాగ్యనగరం ఖాళీ అవుతోంది. దసరా పండుగ నేపథ్యంలో నగరవాసులు సొంత గ్రామాలకు పయనం అవుతున్నారు.

- మిగతా 2వ పేజీలో





బిజెపి ఎదురుదాడికి సై!

వచ్చేవారం నుంచి దేశవ్యాప్తంగా ప్రచార యాత్ర

కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొడుతూ ప్రజలకు వివరించే ప్రయత్నం

కమల దళం కొత్త వ్యూహం

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్ : జాతీయ రాజకీయాల్లో ఇటీవల గణనీయమైన మార్పులు సంతరించుకున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ పుంజుకోవాలన్న ప్రయత్నం గట్టిగానే చేస్తోంది. గతంతో పోలిస్తే బిజెపి దూకుడు కూడా తగ్గింది. ప్రధానంగా కేంద్ర ఎన్నికల


- మిగతా 2వ పేజీలో

బెజవాడపై వంగవీటి ముద్ర!

విజయవాడ మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ

రెండు దశాబ్దాల కిందట ఎమ్మెల్యేగా..

తొందరపాటు నిర్ణయాలతో పవర్ పాలిటిక్స్ కు దూరంగా..



3లో

ఎన్హెచ్ఎం ఉద్యోగుల జీతాల్లో కోత..

జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో 1195ను రద్దు చేయాలని కవిత డిమాండ్

కొందరి ఉద్యోగులకు రూ.4,000 నుంచి రూ.5,000 వరకు జీతాలు తగ్గాయని ఆరోపణ

సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతాలను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 1195పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల







కాలేజీల్లో ఈవెంట్ కల్చర్!

వేడుకల్లో భారీ ఇనుప స్ట్రక్చర్ కూలిపోయింది. ఒక విద్యార్థిని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మరొకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. సరైన చర్యలు, ముందస్తు అనుమతులు లేకుండా ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలోనే ఈ స్థాయి పబ్ సంస్కృతిని ప్రోత్సహించడం వెనుక యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోంది.

భద్రత కరువు..

ఇంజనీరింగ్ కాలేజీల్లో ఈవెంట్ల సంస్కృతి పెరుగుతుండడం పై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఇంజనీరింగ్ కాలేజీల్లో దాండియా, రాత్రి వేళల్లో హెవీ డీజే లతో ఈవెంట్లు నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల నుంచి వేట వేలకు వేలు, లక్షల్లో ఫీజులు వసూలు చేసే కాలేజీ యాజమాన్యాలు, కళాశాల ఫెస్టుల పేరుతో గ్లామర్ షోలు, లైటింగ్ హంగామాను ఒక వ్యాపార మార్గంగా మార్చుకున్నాయని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థుల రక్షణను పూర్తిగా పక్కన పెట్టి.. ప్రైవేట్ ఈవెంట్ నిర్వాహకులకు బాధ్యతలు అప్పగించి చేతులు దులుపుకోవడం వల్లే 80 అడుగుల ఎత్తున ఏర్పాటు చేసిన ఇనుప ఫ్రేమ్ ఈదురుగాలులకు తట్టుకోలేక డాన్స్ చేస్తున్న వారిపై పడి ప్రాణాలు బలిగొన్నాయి.

పోలీసుల అనుమతి లేకుండా..

ఈ ఘోర ప్రమాదంలో వనపర్తికి చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థిని దుర్మరణం చెందారు. ఆమె సోదరీ తో సహా 12 నుంచి 15 మంది విద్యార్థులు కామినేని ఆసుపత్రిలో తీవ్ర గాయాలతో అత్యవసర చికిత్స పొందుతున్నారు. వర్షం, గాలి వాతావరణం ఉందని తెలిసినా కనీస సేఫ్టీ ఆడిట్ నిర్వహించకపోవడంతోనే ఈ ఘటన జరిగిందన్నది నిజం. పోలీసుల నుంచి కూడ ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. ఇది ముమ్మాటికి కాలేజీ యాజమాన్యం, మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాహకుల బాధ్యత రాహిత్యం. చదువుకోవడానికి వచ్చిన పిల్లలు శవాలుగా ఇంటికి తిరిగి వస్తుంటే తల్లిదండ్రుల గుండె కోత వర్ణనాతీతంగా మారింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో పాటు కేటీఆర్ ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఏపీలో కాంగ్రెస్ బోణీ!



(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీ గట్టి సత్తా చూపబోతోంది. ఉమ్మడి ప్రకాశం జిల్లా చీరాలలో కాంగ్రెస్ పార్టీ అధికార టిడిపి కూటమికి గట్టి పోటీ ఇవ్వబోతోంది. ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మూడో స్థానం అన్నట్టు పరిస్థితి ఉంది. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆమంచి కృష్ణమోహన్ యాక్టివ్ కావడమే అందుకు కారణం. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆయన వేస్తున్న వ్యూహాత్మక అడుగులు చీరాల మున్సిపల్ ఎన్నికలను ఒక్కసారిగా వేడెక్కించాయి. ఇతర పార్టీల నుంచి కీలక నేతలను చేర్చుకుంటూ కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో తన పట్టును బలపరుచుకుంటుంది. ఇక్కడ వైసిపి ఇన్చార్జిగా కరణం బలరాం కుమారుడు వెంకటేష్ ఉన్నారు. పార్టీలో వారు పెద్దగా యాక్టివ్ గా లేరు. అందుకే ఇప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారు ఆమంచి కృష్ణమోహన్.

మంచి పట్టున్న నేత..

ఆమంచి కృష్ణమోహన్ కు చీరాలలో మంచి పట్టు ఉంది. గతంలో ఇండిపెండెంట్ గాను ఆయన పోటీ చేసిన సందర్భం ఉంది. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి దాదాపు 30 వేల వరకు ఓట్లు సంపాదించారు. ప్రస్తుతం కాంగ్రెస్లో ఉన్న ఆయన తన రాజకీయ భవిష్యత్తు కోసం మున్సిపల్ ఎన్నికలను వాడుకుంటున్నారు. చీరాల మున్సిపాలిటీ గెలిపించుకోవడం తోపాటు.. కనీసం రెండో స్థానంలోనైనా నిలిచి తన పట్టు ప్రధాన పార్టీలకు తెలి యజేయాలని మంచి పట్టుదలతో ఉన్నా రు. ఈ క్రమంలోనే చీరాల రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం జరిగింది. బిజెపి పట్టణ అధ్యక్షుడు కొత్త మాను సురేష్ తన అనుచరులతో కలిసి ఆమంచి కృష్ణమోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బరిలోకి బలమైన అభ్యర్థులు..

చీరాల మున్సిపాలిటీలో మొత్తం 44 వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులను బరిలో దింపుతున్నట్లు ఆమంచి కృష్ణమోహన్ తెలిపారు. ప్రతి వార్డులోనూ బలమైన అభ్యర్థులను నిలబెట్టి.. టిడిపి కూటమికి గట్టి పోటీ ఇచ్చేందుకు ఆయన పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తున్నారు. స్వయంగా రంగంలోకి దిగి వార్డుల వారీగా ఆశావహుల ఎంపిక, ప్రచార వ్యూహాలను ఆమంచి పర్యవేక్షిస్తున్నారు. దీంతో చీరాల మున్సిపల్ పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమాయత్తం అవుతున్నాయి. మొత్తానికైతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుండడం నిజంగా ఆ పార్టీకి ఊపిరి పోసే అంశమే.

తెలంగాణలో కరెంటు సంక్షోభం!



(మొదటి పేజీ తరువాయి)


పర్యవేక్షణ కోసం ఏకంగా ఐదుగురు ఐఏఎస్ అధికారులను డిప్యూట్ చేయడం వంటివి.. సమస్య పరిష్కారానికి కాకుండా.. కేవలం ఒక నెపం కోసమే అన్నట్టు అభిప్రాయం వినిపిస్తోంది.

తగ్గిన జల విద్యుత్తు ఉత్పత్తి..

ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం వెంటాడుతోంది. దీంతో జల విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా తగ్గుముఖం పట్టింది. దీంతో తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర విద్యుత్ సంక్షోభం నెలకొంది. అయితే ఒక్క తెలంగాణకు మాత్రమే కాదు దక్షిణాది రాష్ట్రాలకు ఈ సమస్య తప్పలేదు. అయితే ఇతర రాష్ట్రాలు సమస్యకు పరిష్కార మార్గం చూపాయి. కొంతవరకు సంక్షోభాన్ని అధిగమించాయి. ఈ విషయంలో తెలంగాణలో మాత్రం వెనుకబాటు కనిపిస్తోంది. అయితే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు కూడా విమర్శలకు గురిచేస్తోంది. అసలు ఈ సమస్యకు అధికారులను మాత్రమే బాధ్యులను చేస్తూ ప్రభుత్వం తప్పుకునే ప్రయత్నం చేస్తోంది. సస్పెండ్ అయిన అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించారని చెబుతున్న పాలకులు.. సదరు అధికారికి గత గులాబీ ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయని అనుమానాలు ఉంటే.. ఇన్ని రోజులు ఎందుకు ఉపేక్షించారు అనేది ప్రశ్న. ప్రతి అంశానికి సంబంధించి గత ప్రభుత్వ సానుభూతిపరుల కుట్ర ఉందనే ప్రకటనలు చేస్తూ చేతులు దులుపుకుంటుంది. మొదట్లో నమోదైన అప్రకటిత విద్యుత్ కోతల సమయంలోనూ కొందరు సిబ్బంది కావాలనే కోతలు విధిస్తున్నారని ఆరోపణలు చేశారు. ఒకవేళ క్షేత్రస్థాయి వ్యవస్థలో అటువంటి అనుమానాలు నిజంగానే ఉంటే.. మూడేళ్ల కాలంలో పాలన వ్యవస్థ పై పట్టు సాధించడంలో.. తమ మాట వినేలా యంత్రాంగాన్ని సమాయత్తం చేయడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అధికారిపై వేటుతో..

విద్యుత్ సంక్షోభానికి సంబంధించి ప్రధాన కారణం ఉత్పత్తి తగ్గడం. ప్లాంట్లలో ఉత్పత్తి మందగమనానికి కేవలం ఒక్క అధికారిని సస్పెండ్ చేసి.. ఐఏఎస్ అధికారులను పర్యవేక్షణకు పంపితే సమస్య శాశ్వతంగా పరిష్కారం కాదని ఆ రంగానికి చెందిన నిపుణులు చెబుతున్నారు. బొగ్గు సరఫరా వ్యవస్థ, గోపాల్ హెవీ ఎలక్ట్రికల్స్ పనుల పురోగతి, మెయింటినెన్స్ సమస్యలు, బొగ్గు బంకర్లలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలు వంటి అనేక కార్యచరణ సవాళ్లను సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమై.. చివరకు నిందను అధికారులపై నెట్టేయడం సమర్థనీయం కాదు అనేది విశ్లేషకుల మాట. సమర్థులైన అధికారులను సరైన స్థానాల్లో నియమించుకోలేకపోవడం.. పాలనాపరమైన పర్యవేక్షణ కొరవడం ప్రభుత్వ నిర్వహణ లోపమే తప్ప.. మరో కారణం కానే కాదు.



బిజెపి ఎదురుదాడికి సై!

సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్తో కాంగ్రెస్ ముందుకు సాగుతోంది. సర్ ప్రక్రియపై కూడా కాంగ్రెస్ గట్టి పోరాటమే చేస్తోంది. దీంతో బిజెపిలో ఒక రకమైన కలవరం రేగింది. అయితే ఈ వ్యవహారాలు అత్యంత సున్నితమైనవి కావడం.. సాధారణ ప్రజల ఓటు బ్యాంకుతో ముడిపడి ఉన్న నేపథ్యంలో.. కాంగ్రెస్ పై ఎదురుదాడి మరింత ఉధృతం చేయాలని బిజెపి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, పంజాబ్ వంటి రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అసలుకే ఎసరు వస్తుందని కమలదళం గ్రహించినట్లు సమాచారం.

దేశవ్యాప్తంగా..

దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఒక ప్రచారాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలు, డిమాండ్లను మాత్రమే బిజెపి నేతలు ప్రస్తావించనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకత, ఎన్నికల కమిషనర్ ఎంపిక సహా.. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను ధీటుగా తిప్పి కొట్టాలని నిర్ణయించారు. దేశవ్యాప్తంగా వచ్చే వారం నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రులు, క్షేత్రస్థాయి నాయకులను కూడా చేర్చనున్నారు. ప్రజలతో బహిరంగ సభలు నిర్వహించడంతోపాటు.. కుదిరితే ఇంటింటి ప్రచారం కూడా చేయాలని తాజాగా నిర్ణయించారు.

వచ్చేవారం నుంచి..

వచ్చేవారం దేశవ్యాప్తంగా ఈ ప్రచార కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రధానంగా ఏడు అంశాలను ప్రస్తావించాలని బిజెపి అధిష్టానం నిర్ణయించింది. ప్రస్తుతం కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు, ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఎలా దుర్వినియోగం చేసింది.. స్వతంత్ర సంస్థలైన ఈడీ, సిబిఐ లను ఏ విధంగా వినియోగించుకుంది? అనే కీలక అంశాలను బిజెపి నాయకులు ప్రజలకు వివరించనున్నారు. తద్వారా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తీపి కొట్టనున్నారు. ముఖ్యంగా ఈ ఏడాది ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు సంబంధించి కేంద్ర మంత్రులే ఈ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు.

బిజెపి ప్రచారం చేయనున్న అంశాలు ఇవే..

1. సర్ ప్రక్రియ పారదర్శకత, ఎందుకు నిర్వహిస్తున్నారు వివరించడం. దీనిపై వస్తున్న ఆరోపణలను దీటుగా తిప్పి కొట్టడం.
2. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ ఎందుకు రాజీనామా చేయాలి? ఆయన వృత్తి ధర్మం, నిజాయితీలను వివరిస్తారు.
3. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజలకు ఎందుకు దూరమైందో కూడా బిజెపి నేతలు వివరించనున్నారు
4. గత 2014 నుంచి మోడీ పాలన ఎలా ఉందో.. ప్రజలు ఎందుకు మోడీనే మూడుసార్లు ఎన్నుకున్నారో చెబుతారు.
5. రాహుల్ గాంధీ విదేశీ శక్తులతో చేతులు కలుపుతున్నారని ఆరోపిస్తున్న బిజెపి నాయకులు ఆ విషయాన్ని కూడా ప్రజలకు వివరించినన్నారు.
6. ఎన్నికలను పారదర్శకంగా ఎలా నిర్వహిస్తున్నది వివరిస్తారు.
7. కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం, ఆ పార్టీకి రాజ్యాంగ స్ఫూర్తి లేదంటూ ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తారు.

మహాభాగ్యనగరం ఖాళీ!

(మొదటి పేజీ తరువాయి)

జేబీఎస్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ నెలకొంది. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. గత నాలుగు రోజుల వ్యవధిలో 25 లక్షల మంది ప్రయాణికులు పల్లెబాట పట్టారు. ఈ క్రమంలో ప్రత్యేక రైళ్లలో ప్రయాణికులు నుంచి 20% అదనపు చార్జీలను వసూలు చేస్తున్నారు. అలాగే ప్రైవేటు ట్రావెల్స్ లో రెండింతల చార్జీలు పెరిగాయి. టీ జి ఎస్ ఆర్ టి సి స్పెషల్ బస్సుల్లో కూడా అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారు. బంధువులతో కలిసి దసరా పండుగ చేసుకునేందుకు ఇతర ప్రాంతాల నుంచి సొంత గ్రామాలకు ప్రజలు తరలివస్తున్నారు. రెండు రోజులుగా ప్రయాణికుల సంఖ్య అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ శనివారం నాటికి రద్దీ పెరిగింది. బస్ కాంప్లెక్స్ లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి.

ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు..

పండుగ సందర్భంగా ఆర్టీసీ హైదరాబాద్ నుంచి జిల్లాలకు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేసింది. ఈనెల 22 వరకు ఈ ప్రత్యేక సర్వీసులు కొనసాగులున్నాయి. ప్రతిరోజు సర్వీస్ లతో పాటు ప్రత్యేక సర్వీసులు సీట్లు నిండిపోతున్నాయి. మరోవైపు ప్రైవేటు వాహనాలు కిక్కిరిసి ప్రయాణిస్తున్నాయి. వరుస సెలవులతో స్వగ్రామాలకు వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. దానికి అనుగుణంగానే ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేశారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలమీదుగా నడిపే పల్లె వెలుగు సర్వీసులు కూడా ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. గత మూడు రోజులుగా ఆక్యుపెన్సీ దాదాపు 80 శాతం వరకు పెరిగిందని అధికారులు చెబుతున్నారు.

తిరుగు ప్రయాణాలకు సైతం..

దసరా ఉత్సవాలు ముగిసిన తర్వాత కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం రెగ్యులర్ సర్వీసులతోపాటు ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ రద్దీన్ బట్టి సర్వీసులను పెంచుతామని అధికారులు చెబుతున్నారు. ఏపీతోపాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే వారికోసం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ప్రయాణికుల రద్దీ ఎక్కడైతే అధికంగా ఉంటుందో.. అక్కడికి మరిన్ని ప్రత్యేక రైలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది. మరోవైపు ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా రద్దీకి తగ్గట్టు తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సుల ఏర్పాట్లు చేసింది.



స్థానిక ఎన్నికల బహిష్కరణ!?

(మొదటి పేజీ తరువాయి)

వైసిపి నేతల నామినేషన్లను సైతం అడ్డుకుంటున్న ఎన్నికల సంఘం కానీ.. పోలీసులు గానీ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. తద్వారా స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలన్న ఆలోచనను బయటపెట్టారు.

ఏకగ్రీవాలు జరగకుండా..

రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ వెల్లడయింది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ కూడా వచ్చింది. నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం అయింది.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 కి పైగా మున్సిపాలిటీలు, 12 కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. అయితే స్థానిక ఎన్నికల్లో ఎక్కడా ఏకగ్రీవాలు జరగకూడదు



అనేది జగన్మోహన్ రెడ్డి ఆదేశం. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తుంటే వైసీపీకి సరైన అభ్యర్థులు దొరకని పరిస్థితి. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో తేడా కొడితే ప్రాదేశికంతో పాటు పంచాయతీ ఎన్నికలను బహిష్కరించాలి అనేది జగన్మోహన్ రెడ్డి ఆలోచనగా తెలుస్తోంది.

అప్పట్లో చంద్రబాబు నిర్ణయం..

2021లో వైసిపి ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. అప్పట్లో మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘోరంగా ఓడిపోయింది. చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో సైతం ఆ పార్టీ ఓటమి చవిచూసింది. ఈ క్రమంలో చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ తరువాత వచ్చిన ప్రాదేశిక ఎన్నికలను పూర్తిగా బహిష్కరించారు. అప్పట్లో ఈ నిర్ణయం పై సొంత పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తం అయింది. కానీ 2024 ఎన్నికల్లో విజయంతో చంద్రబాబు వ్యూహం కరెక్ట్ అని తేలింది. ఇప్పుడు అదే ఫార్ములాను జగన్మోహన్ రెడ్డి అనుసరించనున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. స్థానిక ఎన్నికలను బహిష్కరించాలన్న ఆలోచనతో ఉన్నారని ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

బీఆర్ఎస్ నీటి అస్త్రం!



(మొదటి పేజీ తరువాయి)

టీఎంసీల నీటిని సమర్థవంతంగా మళ్ళించగలిగితే.. రాయలసీమ, తమిళనాడు సహా తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న అనేక రాష్ట్రాలు సస్యశ్యామలం అవుతాయి అనేది ఏపీ సీఎం చంద్రబాబు భావన. పైగా తెలంగాణ సరిహద్దులు దాటి దిగువకు ప్రవహించే నీటిని మళ్లించేలా మాత్రమే ప్లాన్ చేస్తున్నారు. అయితే దీనిని తెలంగాణకు అన్యాయమైన ప్రక్రియగా వర్ణిస్తున్నారు హరీష్ రావు. ఈ ప్రతిపాదనలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. తెలంగాణకు చంద్రబాబు అన్యాయం చేస్తున్నారంటూ కొత్త పల్లవి అందుకున్నారు.

జాతీయ జలాభివృద్ధి సంస్థ నివేదికలతో..

జాతీయ జల అభివృద్ధి సంస్థ గతంలో సిద్ధం చేసిన నివేదికల ప్రకారం ఈ అనుసంధాన ప్రక్రియ చేపడుతున్నారు. ఇచ్చంపల్లి లేదా సమ్మక్క సాగర్ నుంచి నాగార్జునసాగర్ మీదుగా ఈ ప్రక్రియ కొనసాగించాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల మార్గమధ్యంలో తెలంగాణలోని దాదాపు 2.38 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని.. పైగా ప్రాజెక్టు పై తెలంగాణ ప్రభుత్వానికి నియంత్రణ ఉంటుందని గులాబీ పార్టీ వాదిస్తోంది. కానీ ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాస్తూ ఇచ్చంపల్లికి బదులుగా దిగువున ఉన్న పోలవరం నుంచి బొల్లాపల్లి, బనకచర్ల మీదుగా కావేరికి మళ్ళించాలని కోరారు. దీనివల్ల తెలంగాణకు దక్కాల్సిన సాగునీటి ప్రయోజనాలు దక్కకుండా పోతాయని.. ప్రాజెక్టు నియంత్రణ పూర్తిగా ఏపీ చేతుల్లోకి వెళుతుందనేది హరీష్ రావు వాదన.


తెలంగాణ వింత వాదన..

అయితే తెలంగాణ వాదన వింతగా ఉందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. నీటి పంపిణీకి సంబంధించి తెలంగాణ ప్రతిపాదించిన 968 టీఎంసీల నికరజలాల వాటాకు కేంద్రం నుంచి ఇప్పటివరకు స్పష్టమైన, చట్టబద్ధమైన ఆమోదం లభించలేదు. గోదావరి నదిపై నిర్మించే అనుసంధాన ప్రాజెక్టులో మళ్ళించే నీటిలో 50 శాతం వాటా తెలంగాణకు దక్కాలనేది వారి డిమాండ్. ఇచ్చంపల్లి స్థానంలో పోలవరం పాయింట్ ను ఎంచుకుంటే.. రేపటి రోజున గోదావరిలో నీటి ప్రవాహం తగ్గిన లేదా కరువు పరిస్థితులు ఏర్పడినా ఎగువన ఉన్న తెలంగాణ ప్రాజెక్టుల విస్తరణ పై ఏపీ, తమిళనాడు అభ్యంతరాలు వ్యక్తం చేసే ప్రమాదం ఉందనే ముందస్తు ఆందోళన వారిని ఈ వ్యతిరేకత వైపు నడిపిస్తోంది.

ఉనికి చాటుకునేందుకే..

గులాబీ పార్టీ కొత్త వాదన వెనుక రాజకీయ ప్రయోజనాలు కూడా ఉన్నాయి. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి నీళ్లు – నిధులు– నియామకాలు అనే నినాదంపై గులాబీ పార్టీ ఉనికి ఆధారపడి ఉంది. అనుసంధాన ప్రక్రియలో పురుగు రాష్ట్రమైన ఏపీ చొరవ తీసుకోవడం.. దానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం చూస్తుంటే తెలంగాణలోని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తమ ప్రయోజనాలను కాపాడటంలో మౌనం వహిస్తుందనే సంకేతాలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే గులాబీ పార్టీ లక్ష్యంగా కనిపిస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు చేస్తున్న ఈ ప్రయత్నాలను తెలంగాణ ప్రభుత్వం అడ్డుకోక పోవడాన్ని.. రాష్ట్ర హక్కుల తాకట్టుగా చిత్రీకరిస్తూ.. మళ్లీ నీటి సెంటిమెంటును రగిలించడం ద్వారా పార్టీకి కొత్త ఊపు తేవాలన్నది హరీష్ రావు భావనగా తెలుస్తోంది. అది అంత సులువు కాదని సైతం విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ..



తిరుమల పుణ్యక్షేత్రం భక్తులతో పోటెత్తింది. శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొండపై విపరీతమైన రద్దీ నెలకొంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ భక్తులతో నిండిపోయాయి. టోకెన్ రహిత సర్వదర్శనం కోసం వేచి ఉన్న భక్తుల క్యూలైన్ కృష్ణతేజ గెస్ట్ హౌస్ వరకు చేరుకుంది. ఈ ఉదయం 8 గంటల సమయానికి క్యూలో ఉన్న భక్తులకు స్వామివారి సర్వదర్శనం లభించడానికి సుమారు 12 నుంచి 13 గంటల సమయం పట్టవచ్చని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే, రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 నుంచి 5 గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలో వేచి ఉన్న వారికి టీటీడీ సిబ్బంది తాగునీరు, అన్నప్రసాదాలను నిరంతరం పంపిణీ చేస్తూ తగిన ఏర్పాట్లు చేశారు. నిన్న (శనివారం) శ్రీవారిని మొత్తం 83,806 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 34,449 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.17 కోట్లు వచ్చినట్లు టీటీడీ వెల్లడించింది. అలాగే, నిన్న ఒక్కరోజే 4.73 లక్షల లడ్డూలు విక్రయించగా, 2.41 లక్షల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. సుమారు 8,353 మంది భక్తులు ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు.

ఎన్హెచ్ఎం ఉద్యోగుల జీతాల్లో కోత..

కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత అన్యాయమైన చర్య అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఈ నిర్ణయాన్ని సమీక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఎన్హెచ్ఎం ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17,000 మంది ఎన్హెచ్ఎం ఉద్యోగులు పనిచేస్తుండగా, తాజా జీవో కారణంగా కొందరి జీతాల్లో రూ.4,000 నుంచి రూ.5,000 వరకు కోత పడిందని కవిత ఆరోపించారు. ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుతున్న ఈ క్లిష్ట సమయంలో జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొందరికి జీతాలు పెంచి, మరికొందరికి తగ్గించడంలో వివక్ష కనిపిస్తోందని ఆమె విమర్శించారు. కేంద్రం ఎన్హెచ్ఎం జీతాల కోసం నిధులు ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం వాటిని సకాలంలో విడుదల చేయడం లేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ఎన్హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు వారికి న్యాయం చేయడం లేదని కవిత విమర్శించారు. కాంగ్రెస్ పాలిత హిమాచల్ ప్రదేశ్‌తో సహా ఏడు రాష్ట్రాలు ఇప్పటికే ఎన్హెచ్ఎం సిబ్బందిని పర్మినెంట్ చేశాయని గుర్తుచేశారు. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 30 శాతం జీతాలు పెంచి, వారిని క్రమబద్ధీకరించాలని అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ, వ్యాక్సినేషన్ కార్యక్రమాల్లో ఎన్హెచ్ఎం ఉద్యోగుల పాత్ర కీలకమని కవిత నొక్కి చెప్పారు. ఉద్యోగులు నిరసన తెలిపేందుకు అనుమతి నిరాకరించడం, ఆరోగ్య మంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు పెంచడంతో పాటు, ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఉద్యోగులకు మద్దతుగా తమ సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

బెజవాడపై వంగవీటి ముద్ర!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: వంగవీటి.. ఈ పేరులోనే ఒక వైబ్రేషన్ ఉంది. ఎన్నికలు వస్తున్న ప్రతిసారి ఈ పేరు ప్రముఖంగా వినిపిస్తూనే ఉంటుంది.. ఈ పేరు చెప్పి ఓట్లు దండుకోవడం రాజకీయ పార్టీలకు అలవాటుగా మారింది. అయితే ఈ పేరును ఉపయోగించుకున్న పార్టీలు.. వంగవీటి కుటుంబానికి మాత్రం తగిన ప్రాధాన్యం ఇవ్వలేదు. ఎట్టకేలకు ఆ కుటుంబానికి చెందిన వారసుడు వంగవీటి రాధాకృష్ణకు విజయవాడ మేయర్ గా అవకాశం దక్కింది. దీంతో వంగవీటి అభిమానులతో పాటు కాపు సామాజిక వర్గంతో పాటు విజయవాడలోని అణగారిన వర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కచ్చితంగా వంగవీటి రాధాకృష్ణను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని శపథం చేస్తున్నారు.

అప్పట్లో ఓ ప్రభంజనం..

విజయవాడ రాజకీయాల్లో వంగవీటి మోహన్రంగా పేరు చిరస్థాయిగా ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంలోనే వంగవీటి మోహన్రంగా ఒక ప్రభంజనం. ఆయన అకాల మరణంతో తీవ్ర విషాదం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉంటూనే.. ఓ దీక్షలో కూర్చున్న మోహన్ రంగాను ప్రత్యర్థులు దారుణంగా హత్య చేశారు. కానీ ప్రభుత్వాలు మారాయి. మోహన్ రంగా హత్య నిందితులకు మాత్రం ఎటువంటి శిక్ష పడలేదు. కానీ మోహన్ రంగా పేరు చెప్పుకొని రాజకీయ పార్టీలు రాజకీయం మాత్రమే చేశాయి. ఆ కుటుంబానికి మాత్రం సరైన న్యాయం చేయలేదు.

చిన్న వయసులో అసెంబ్లీకి..

2003లో పాదయాత్ర చేశారు వైయస్ రాజశేఖర్ రెడ్డి. ఆ సమయంలో ఆయన పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు వంగవీటి రాధాకృష్ణ. 2004 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ టికెట్ లభించింది. ఆ ఎన్నికల్లో గెలిచి చిన్న వయసులోనే అసెంబ్లీలో అడుగు పెట్టారు. కానీ అక్కడి నుంచి రాజకీయ నిలకడ లేమితో ఇబ్బంది పడ్డారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావంతో ఆ పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2012లో వైసీపీ ఆవిర్భావంతో ఆ పార్టీ వైపు నడిచారు. 2014 ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 2019లో కోరిన సీటు ఇవ్వలేదని చెప్పి వైసిపి నుంచి టిడిపిలోకి వచ్చారు. ఆ ఎన్నికల్లో టిడిపి మద్దతుగా ప్రచారం చేశారు. కానీ ఆ పార్టీ ఓడిపోయింది. అయినా సరే ఆ పార్టీలోనే కొనసాగారు కానీ యాక్టివ్గా వ్యవహరించలేకపోయారు.

అనూహ్యంగా జనసేనలోకి..

కూటమి అధికారంలోకి రావడంతో వంగవీటి రాధాకృష్ణకు నామినేటెడ్ పదవి దక్కుతుందని అంతా భావించారు. రాజ్యసభ తో పాటు ఎమ్మెల్సీ పదవుల భర్తీ సమయంలో రాధాకృష్ణ పేరు వినిపిస్తూనే ఉంది. అయితే ఆయన అనూహ్యంగా తెలుగుదేశం పార్టీ నుంచి జనసేనలో చేరారు. విజయవాడ కార్పొరేషన్ మేయర్ పదవి జనసేనకు అప్పగించే క్రమంలోనే ఆయన టిడిపికి గుడ్ బై చెప్పినట్లు అర్థం అవుతుంది. ఇదంతా వ్యూహం అని అర్థం అవుతోంది. జనసేన తరఫున మేయర్ అభ్యర్థిగా ఆయన పేరు ప్రకటించడంతో స్పష్టత వచ్చింది. వంగవీటి కుటుంబానికి మంచి రోజులు వచ్చినట్లు అర్థం అవుతోంది.

అనుమతులు లేకుండా స్పా సెంటర్ నిర్వహణ!

వనస్థలిపురంలో ఓడివై స్పా సెంటర్ పై పోలీసుల ఆకస్మిక తనిఖీలు.. కేసు నమోదు

ఎల్బీనగర్ అక్టోబర్ 18(క్రైమ్ మిర్రర్) వనస్థలిపురం పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఓడివై స్పా సెంటర్‌పై వనస్థలిపురంపోలీసులు ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పోలీసులతెలిపిన వివరాల ప్రకారం ఈనెల 18న సదరు స్పా సెంటర్‌లో తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా స్పా సెంటర్‌కు సంబంధిత అనుమతులు లేకపోవడంతో పాటు, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారుఅంతేకాకుండా, అవసరమైన అర్హతలు లేని సిబ్బందిని విధుల్లో నియమించినట్లు వెల్లడించారు.ఈ నేపథ్యంలో స్పా సెంటర్ నిర్వాహకుడు మహబూబ్ స్వామితో పాటుఅర్హతలు లేకుండా పనిచేస్తున్న సిబ్బందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వనస్థలిపురం పోలీసులు తెలిపారు.

నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: స్పా సెంటర్లు, ఇతర సంస్థలను నిర్వహించే వారు సంబంధిత శాఖల నుండి అవసరమైన అనుమతులు పొందడంతో పాటు, ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.





ఇజ్జత్‌నగర్ డివిజన్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు.....

క్రైమ్ మిర్రర్ కొండాపూర్: ఇజ్జత్‌నగర్ డివిజన్ పరిధిలోని శిల్పా పార్క్ ఉదయ క్రెసెంట్ (ఉదయం క్రెసెంట్) వద్ద నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో కార్పొరేటర్ అభ్యర్థి గంగల రాధాకృష్ణ యాదవ్, బీజేపీ నాయకులు, స్థానిక ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మను మహిళలు రంగురంగుల పూలతో అలంకరించి, సంప్రదాయ పాటలు, ఆటలతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గంగల రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి వైభవానికి ప్రతీక అని అన్నారు. ఇలాంటి వేడుకలు మన సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ఈ వేడుకలు స్థానికుల మధ్య ఐక్యతను, సాంస్కృతిక ఐకమత్యాన్ని చాటిచెప్పాయి.

కల్వకుర్తి బస్టాండ్‌లో తాగునీటి ప్లాంట్ పరిశీలించిన రాఘవేందర్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన సదుపాయాలను నిర్లక్ష్యం చేయకుండా, నిరంతరం అందుబాటులో ఉంచాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు. కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్‌లో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఆయన పరిశీలించారు. ప్రయాణికులు, బస్టాండ్‌కు వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, ఇటీవల మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు. అయితే, మరమ్మతులు పూర్తయినప్పటికీ ప్లాంట్‌ను ఆశించిన స్థాయిలో వినియోగించకపోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోవడం, ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడాన్ని ఆయన గమనించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు, సిబ్బందితో మాట్లాడి ప్లాంట్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. తాగునీటి ప్లాంట్‌ను నిరంతరం శుభ్రంగా ఉంచుతూ, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన తాగునీటి సదుపాయాలు సక్రమంగా పనిచేయడం ఎంతో ముఖ్యమని రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాధనంతో, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన సదుపాయాలు కేవలం ప్రారంభానికే పరిమితం కాకుండా, నిరంతరం ప్రజలకు ఉపయోగపడేలా నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత సిబ్బందిపై ఉందన్నారు.

ప్రజల అవసరాలను గుర్తించి వారికి ఉపయోగపడే సదుపాయాలను కల్పించడంతో పాటు, అవి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడటమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595





మాదాపూర్‌లో అగ్నిప్రమాదం.. అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది.

క్రైమ్ మిర్రర్ మాదాపూర్: మాదాపూర్ పరిధిలోని యూనిస్టింగ్ టెక్ సొల్యూషన్స్ సంస్థలో శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించింది. యాంటీ డ్రోన్ పరీక్షా పరికరాలను సిద్ధం చేస్తున్న ఈ సంస్థలో మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే మూడు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని పోలీసులు తెలిపారు.ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు, ఆస్తి నష్టం వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని మాదాపూర్ ఎస్‌హెచ్ఓ కెవి సుబ్బారావు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేశారని, దీంతో కూలింగ్ సిస్టమ్‌పై ప్రభావం పడి బ్యాటరీలు వేడెక్కి మంటలు చెలరేగి ఉండొచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నట్లు చెప్పారు. వివరణాత్మక తనిఖీ, దర్యాప్తు అనంతరం అసలు కారణాలు వెల్లడవుతాయని పోలీసులు పేర్కొన్నారు.

పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా
వెంకటేశ్వర రావు నియామకం

హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు

కూకట్ పల్లి, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) : పిఆర్ టియు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా కూకట్ పల్లి కి చెందిన ఎం.వెంకటేశ్వర రావు నియమితులైయ్యారు. ఇటీవల సంఘం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ లో కూకట్ పల్లి మండలం అల్విన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో టీచర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర రావు కు చోటుదక్కింది. కూకట్ పల్లి చెందిన వెంకటేశ్వర రావు రాష్ట్ర కమిటీ కి ఎన్నిక కావడం పట్ల కూకట్ పల్లి టీచర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. తాను రాష్ట్ర కమిటీ కి ఎన్నిక కావడానికి సహకరించిన ఉపాధ్యాయులదరికి, సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



కూకట్‌పల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు


మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ నివాసంలో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ సంబరాలు



కూకట్ పల్లి, అక్టోబర్ 18 క్రైమ్ మిర్రర్) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు కూకట్‌పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ మాజీ జూపల్లి సత్యనారాయణ నివాసంలో ఆయన కుమార్తె కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో పండుగ సందడిని నింపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. పూల పండుగగా పేరుగాంచిన బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, ఆత్మీయతను పెంపొందిస్తూ పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

మంచిర్యాలలో అగ్రిగోల్డ్ వెరిఫికేషన్ కేంద్రం ఏర్పాటు చేయండి

మంత్రి వివేక్‌కు అగ్రి గోల్డ్ అసోసియేషన్ విజ్ఞప్తి



మంచిర్యాల అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) : ఉత్తర తెలంగాణలోని అగ్రిగోల్డ్ బాధితుల సౌకర్యార్థం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా వెరిఫికేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని 'ఆల్ ఇండియా అగ్రి గోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్' కోరింది. ఈ మేరకు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి డి రమేష్ లు రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని మంచిర్యాలలోని తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

దూరభారంతో తీవ్ర అవస్థలు..

ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పరిధిలోని పెద్దపల్లి, రామగుండం, గోదావరిఖని, మంచిర్యాల, మందమరి, బెల్లంపల్లి, చెన్నూరు, ఆసిఫాబాద్ తదితర ప్రాంతాల్లో సుమారు 80,000 నుంచి 90,000 మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నట్లు సంఘం అధ్యక్షులు మంచిర్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డి. రమేష్ తెలిపారు. ప్రస్తుతం వెరిఫికేషన్ కేంద్రాలు పరిమితంగా ఉండటం వల్ల బాధితులు సుదూర ప్రాంతాలకు ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న మొత్తాలు డిపాజిట్ చేసిన పేద, సామాన్య బాధితులకు ప్రయాణ ఖర్చులు, సమయం భారం కావడంతో వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోలేకపోతున్నారని లేఖలో పేర్కొన్నారు.

తక్షణమే చొరవ చూపాలి..

బాధితుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని మంచిర్యాలలో వెరిఫికేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపితే వేలాది బాధిత కుటుంబాలకు పెద్ద ఊరట లభిస్తుందని అసోసియేషన్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికతకు, భక్తిభావానికి ప్రతీకలు

వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైభవంగా ప్రత్యేక పూజలు.. హాజరైన ప్రముఖులు






క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికతకు, భక్తిభావానికి ప్రతీకలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జడ్పర్ల మాజీ ఎమ్మెల్యే సి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనముల కృష్ణారెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు..కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేకువజామున ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయంలో చండీ హోమం, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ప్రముఖులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలు అత్యంత పవిత్రమైనవని, తొమ్మిది రోజులపాటు అమ్మవారు తొమ్మిది అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తూ భక్తుల పూజలు అందుకుంటారని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. కల్వకుర్తి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో 37 సంవత్సరాలుగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని అతిథులు కొనియాడారు. ప్రతి సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలతో ఉత్సవాలను నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కల్పిస్తున్న ఆలయ నిర్వాహకులను అభినందించారు. ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తులకు అల్పాహారం, భోజనం, రాత్రి అల్పాహారం అందించడం గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఎనముల కృష్ణారెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కల్మిచర్ల గోపాల్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించి, అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి-108 ఏ గవర్నర్ కల్మిచర్ల రమేష్, ఉత్సవ కమిటీ కార్యదర్శులు నారాయణరాజు, పానుగంటి నవీన్, కోశాధికారులు గుబ్బ కిషన్, వాసమనిష్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్, చిగుల్లపల్లి శ్రీధర్, ముత్యాలు, సురేందర్, గుగ్గిళ్ల శంకర్, పాపిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాదాయిపల్లిలో వైభవంగా దుర్గాదేవి మహా యజ్ఞం

ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంపీపీ సి.ఎల్. శ్రీనివాస్ యాదవ్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి): తలకొండపల్లి మండలం మాదాయిపల్లి గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది..ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో దుర్గాదేవి మహా యజ్ఞాన్ని భక్తిపూర్వకంగా నిర్వహించారు. వేదమంత్రాల నడుమ జరిగిన యజ్ఞ కార్యక్రమంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ సి.ఎల్. శ్రీనివాస్ యాదవ్, వెల్జాల్ గ్రామ సర్పంచ్ వారనాసి వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందుతూ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధాకర్, ఉప సర్పంచ్ ఆంజనేయులు, మాజీ జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు ముజీబుర్ రెహమాన్, ప్రొద్దుటూరు రాజు, మాధవులు, శ్రీను, దశరథం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాలమున్సిపాలిటీ లోని ముత్యాలమ్మ గూడెంలో రామదండు యువసేన ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు కన్నుల పండగ జరిగాయి ఆటపాటలతో మహిళలు బతుకమ్మ పండగను నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు





హయత్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..
ఇద్దరు దుర్మరణం

థార్ కారు ఢీకొని స్కూటీపై వెళ్తున్నఇద్దరి మృతి..

చిన్నారికి తీవ్ర గాయాలు

ఎల్బీనగర్ అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్)హయత్‌నగర్ బస్‌స్టాప్‌లోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఆదివారం మధ్యాహ్నంఘోర రోడ్డు ప్రమాదం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన థార్ కారు స్కూటీని వెనుకనుంచి ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, సుమారు మూడున్నరేళ్ల చిన్నారి తీవ్రంగా గాయపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద అంబర్‌పేట్ కు చెందిన జంగయ్య పెద్ద కూతురు బైండ్ల రేఖకు వివాహమైంది. రేఖ శంషాబాద్ లో నివాసం దసరా పండుగ సందర్భంగా జంగయ్య తమ్ముడు కుమారుడు నవీన్ తన కూతుర్ని తీసుకురావడానికి శంషాబాద్ పంపించారు. ఆదివారం మధ్యాహ్నం స్కూటీ వాహనంపై నవీన్ తన అక్క రేఖ కూతురు చిన్నారి ముగ్గురు బయలుదేరారు. సుమారు 12.50 గంటల సమయంలో ఽ+07ర్రా2511 నంబరు గల ఎరుపురంగు థార్ కారు డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ ఽ+07+2690 నంబరు గల స్కూటీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టాడు. దీంతో స్కూటీ థార్ కారు, డీసీఎం వాహనం మధ్య ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో బైండ్ల రేఖ, ఎదుల్ల నవీన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.స్కూటీపై ఉన్న సుమారు మూడున్నరేళ్ల చిన్నారి సర్విత తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ప్రమాదంతో స్థానికంగా విషాదం నెలకొంది.

రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబా నికి చెందిన నలుగురికి గాయాలు

వెనుక నుంచి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు..ఇద్దరు చిన్నారులకు గాయాలు

ఆటోనగర్‌లో ఘటన.. క్షతగాత్రులకు కామినేని ఆసుపత్రిలో చికిత్స



ఎల్బీనగర్ అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్): రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు గాయపడినఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధి లో చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 18న ఆదివారం మధ్యాహ్నం సుమారు 1.30గంటల సమయంలో తల్లపల్లి వంశీ తన భార్య వాణి, ఇద్దరు కుమారులు మన్విష్, యుగ్విష్‌లతో కలిసి ద్విచక్ర వాహనంపై బంధువుల ఇంటికి బయలుదేరారు. ఆటోనగర్‌లోని డీర్ పార్క్ ఎదురుగా చేరుకోగానే ఏపీ 10 ఏఎల్ 9116 నంబరు గల కారు వారి ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీ కొట్టింది.

నలుగురికీ తీవ్ర గాయాలు

కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా,అతివేగంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు ఫిర్యాదుదారుడు ఆరోపించాడు. ఈ ఘటనలో వంశీ ఎడమ తొడ ఎముక విరగడంతో పాటు చేతులు, ముఖంపై రక్తగాయాలయ్యాయి. ఆయన భార్య వాణికి ఎడమ పక్కటెముకల భాగంలో, శరీరంలోని ఇతర ప్రాంతాల్లో గాయాలయ్యాయి. వారి కుమారుడు మన్విష్ కుడి కంటికి రక్తగాయం కాగా, మరో కుమారుడు యుగ్విష్ తల, ముక్కు భాగాల్లోగాయాలయ్యాయి

కామినేని ఆసుపత్రికి తరలింపు

ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో సమీపంలోని శ్రేయాన్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎల్‌బీనగర్‌లోని కామినేని ఆసుపత్రికి తీసుకెళ్లారు.ప్రమాదా నికి కారణమైన కారులో కట్ల నితిన్ గౌడ్ పాటు మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు ఫిర్యాదుదారుడుపోలీసులకు తెలిపాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఘటనపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



సైబర్ దాండియా

సంస్కృతి, సైబర్ అవగాహనల సమ్మేళనం.

క్రైమ్ మిర్రర్ సైబరాబాద్: ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు పోలీస్--ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో సైబరాబాద్ పోలీసులు 'సైబర్ దాండియా' కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. యం. రమేష్ నాయకత్వంలో, ఎస్ ఈ ఎస్ ఈ , సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన సమన్వయంతో, డీసీపీ సైబర్ క్రైమ్స్ పుష్ప మార్గనిర్దేశంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పోలీస్ సిబ్బంది, ఐటీ కంపెనీల ప్రతినిధులు, యువత, మహిళలు, కుటుంబ సభ్యులు సహా సుమారు 1500 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ రమేష్ మాట్లాడుతూ, సాంస్కృతిక వేడుకల ద్వారా సైబర్ భద్రత సందేశాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్ మోసాలు, ఫిషింగ్, ఓటీపీ మోసాలు, ఫేక్ లింకులు, పార్ట్‌టైమ్ జాబ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీ , పాస్‌వర్డ్, పిన్ వంటి వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.డీసీపీ పుష్ప మాట్లాడుతూ, "క్లిక్ చేసే ముందు ఆలోచించండి -- నమ్మే ముందు ధృవీకరించండి" అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ డా. యం. రమేష్, మున్సిపల్ కమిషనర్ సృజన, డీసీపీలు పుష్ప, లావణ్య, రితిరాజ్, శేషాద్రిని రెడ్డి, చ. శ్రీనివాస్, పి. సంజీవ్ తదితర ఉన్నతాధికారులు, ఎస్ సీ ఎస్ సీ , సిఎంసీ ప్రతినిధులు పాల్గొన్నారు.'సురక్షితంగా సంబరాలు జరుపుకోండి -- సైబర్ ప్రపంచంలో సురక్షితంగా ఉండండి' అనే సందేశంతో సైబర్ దాండియా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సభ్యులు

కూకట్‌పల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

కూకట్‌పల్లి, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు కూకట్‌పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో పండుగ సంబరాలను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు దంపతులు, యామిని పాల్గొని బతుకమ్మ సంబరాల్లో భాగస్వాములయ్యారు. పూల పండుగగా ప్రసిద్ధి చెందిన బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పండుగ వాతావరణం ప్రతిబింబించింది.సాంప్రదాయ పాటలు, కోలాటాలు, బతుకమ్మ ఆటలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ వేడుకలు చాటిచెప్పాయి.

సంక్షేమ పథకాలతో భవన నిర్మాణ కార్మికులకు భరోసా



జనసేన నాయకులు మమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్ పల్లి, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం ఏ వి బి పురంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయ ప్రాంగణంలో భవన నిర్మాణ కార్మికులకు సుమారు 300 మందికి లేబర్ కార్డులు, ఈ – శ్రమ్ కార్డులు జనసేన రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ చేతుల మీదుగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు ఆలయ ప్రాంగణంలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు, శ్రామికులకు జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక ద్రుష్టి సారించారాని శ్రామికులకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు కొల్లా శంకర్, ఏవిబి పురం జనసైనికులు ప్రసాద్ రావు, సింహాద్రి, రాజు, పేరంబరావు, లక్ష్మణరావు, శివ శంకర్, గోవింద్, దుర్యోధన ధనుంజయ్, అనంతరావు, కృషి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జనంపల్లి అరుష్ రెడ్డి జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) : శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మనుమడు జనంపల్లి అరుష్ రెడ్డి ఎన్నారై కి జన్మదిన వేడుకలు కూకట్ పల్లి పత్రిక మిత్రుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పత్రిక విలేకరులకు సమక్షంలో వేడుకలు చేసుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాం అని అధ్యక్షులు జే పురంధర్ రెడ్డి, కార్యదర్శి ఆర్ రామచంద్రరావు, కమిటీ సభ్యులు పత్రిక సోదరులకు శాలువలతో సన్మానం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం జే పురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి పత్రిక సోదరులు ఎంతో ముఖ్యమని, నదిపై వంతెన ఎంత ముఖ్యమో ప్రజలకు ప్రభుత్వానికి విలేకరులు అంత ముఖ్యం. అలాంటి ఉన్నతమైన వారి సమక్షంలో మా మనవడి జన్మదిన వేడుకలు జరుపుకున్నందుకు ఎంతో అదృష్టంగా భావిస్తూ మాకు ఎంతో సంతోషం ఉందని తెలిపారు. పత్రిక సోదరులు ఆరుశు నిండు 100 సంవత్సరాలు జన్మదిన వేడుకలు జరుపుకుంటూ విద్య బుద్ధి, అష్ట ఐశ్వర్యాలు, ఆరోగ్యంతో ఉన్నత స్థాయిలో చేరుకోవాలని ఎల్లప్పుడూ చిరునవ్వుతో ఉండాలని వారు దీవించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శి, కమిటీ సభ్యులు జి ప్రసాద్, జి నర్సింగరావు, లక్ష్మీనారాయణ, సూర్యనారాయణ, శ్రీధర్, టైగర్ పురుషోత్తం, గణేష్, మూర్తి, గ్రానైట్ సూర్యనారాయణ, సునీల్ పటేల్, కిషోర్, నాని, తదితరులు పాల్గొని బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

పర్వేద గ్రామంలో అంబరాన్ని అంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

ఆడపడుచుల నృత్యాలతో మార్మోగిన గ్రామం

సర్పంచ్ సురేందర్ గౌడ్ ఉపసర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు




క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు శంకర్ పల్లి మండలం, పర్వేద గ్రామంలో అంబరాన్ని అంటాయి. గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఉపసర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత ఘనంగా, కోలాహలంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగలో చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ రోజున పర్వేద గ్రామంలోని మహిళలంతా ఒకే చోట చేరి సంబరాలు జరుపుకున్నారు.గ్రామంలోని ప్రధాన కూడలి హనుమాన్ ఆలయం ప్రాంగణంలో మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి పూలతో తయారు చేసిన బతుకమ్మలు చూడముచ్చటగా ఉన్నాయి. చిన్నారుల నుండి వృద్ధుల వరకు అందరూ సంప్రదాయ దుస్తుల్లో, బతుకమ్మల చుట్టూ వలయంగా చేరి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో, బంగారు బతుకమ్మ ఉయ్యాలో" అంటూ పాటలు పాడుతూ, కోలాటం ఆడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఆడపడుచుల కేరింతలు, చప్పట్లతో గ్రామమంతా మార్మోగిపోయింది.

సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో

గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ..."బతుకమ్మ పండుగ అనేది మన తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక. మన సంస్కృతిని, మన పూల వైభవాన్ని ప్రపంచానికి చాటే పండుగ. పర్వేద గ్రామంలో ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా మహిళలందరినీ ఒకే చోట చేర్చి ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. గ్రామంలోని ఆడపడుచులంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని బతుకమ్మ తల్లిని కోరుకుంటున్నాను" అని తెలిపారు.అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.ఈ వేడుకల్లో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,యువజన సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ యువత, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న కాచారం లావణ్య



కూకట్ పల్లి, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) : కూకట్‌పల్లిలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో లావణ్య కాచారం పాల్గొన్నారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ వేడుకలతో ప్రాంగణమంతా పండుగ

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 సోమవారం 19-10-2026



సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలకు బహుమతుల పంపిణీ

దైద సుందరయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

నకిరేకల్ క్రైమ్ మిర్రర్: నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని పద్మశాలి కాలనీలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా సోదరీమణులకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడిన మహిళలందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, చేరుపల్లి సైదులు, పశుపతి, రఘుపతి, పద్మ, మురళి తదితరులు పాల్గొన్నారు.

పడకల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి): గ్రామంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ మహిళలు ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను ఐకమత్యంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

సారధి నగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

600 బతుకమ్మలతో మహిళల సందడి..



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ సారధి నగర్‌లో బతుకమ్మ సంబరాలు అత్యంత ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించారు. కాంగ్రెస్ 48వ డివిజన్ అధ్యక్షులు అల్లే సాయికిరణ్, రూపాదేవి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సుమారు 600 బతుకమ్మలతో మహిళలు పాల్గొని పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు.ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న భక్తురాళ్లకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ ఐకమత్యంతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని అల్లే సాయికిరణ్, రూపాదేవి దంపతులు తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగళ్ల దీపక్ చౌదరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.కె. ఖాదర్ బాబా, కాంగ్రెస్ జిల్లా నాయకులు కమ్మర్తపు మురళి హాజరై బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర నాయకులు బాణాల లక్ష్మణ్, బోజట్ల సత్యనారాయణ, ప్రసన్న కుమార్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.

పూల జాతరగా సద్దుల బతుకమ్మ సంబరాలు







సింగారం గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఆటపాటలతో సందడి చేసిన మహిళలు, చిన్నారులు

సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలు

ఆటపాటలు, కోలాటాలతో సందడి చేసిన మహిళలు

క్రైమ్ మిర్రర్, పాలకీడు : పాలకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా కొనసాగాయి. బతుకమ్మ.. దసరా, దేవి నవరాత్రి ఉత్సవాలు ఉండడంతో పట్టణాల్లో ఉన్న ప్రతి ఒక్కరు గ్రామాల్లోకి చేరుకోవడంతో పండుగ వాతావరణం సంతరించుకుంది.చిన్నా పెద్దా తేడా లేకుండా మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.

అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మూసి ఒడ్డు సింగారం గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా , చిన్నారులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా చాటి చెప్పారు.దుర్గాదేవి అమ్మవారి మండపాల వద్ద ఏర్పాటు చేసిన ఈ వేడుకలతో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలకమని పలువురు పేర్కొన్నారు. మహిళా భాగస్వామ్యంతో బతుకమ్మ సంబరాలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి.

నవభారత్ యూత్ ఆధ్వర్యంలో: నవభారత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ పండుగ వేడుకలు చివరి రోజు సందర్భంగా సద్దుల బతుకమ్మ గ్రామ మహిళలు ఎంతో ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. పండుగ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బతుకమ్మలు పేర్చిన మహిళలకు బహుమతులు అందించారు.

గణేష్ యూత్ ఆధ్వర్యంలో: తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి సాయంత్రం మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ ఆటపాటలు ఆడారు. అనంతరం ర్యాలీగా వెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా సాగిన బతుకమ్మ వేడుకలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. గణేష్ యూత్ ఆధ్వర్యంలో బతుకమ్మలను పేర్చిన మహిళలకు బహుమతులు అందజేశారు.

గుంతలమయంగా "దౌల్తాబాద్--సిరిపురం"

పట్టించుకోని ప్రభుత్వం

హత్నూరలో ఎమ్మార్పీఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

దౌల్తాబాద్--సిరిపురం రహదారికి తక్షణ మరమ్మతులు చేపట్టాలి

నూతన రహదారిని మంజూరు చేయాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బుచ్చేంద్ర మాదిగ





హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 18: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ నుంచి సిరిపురం మీదుగా వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారి ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిని వెంటనే బాగుచేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం హత్నూరలోని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం సమీపంలో ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్ఎఫ్, వివిధ ప్రజాసంఘాలు, గ్రామస్థుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చేంద్ర మాదిగ మాట్లాడుతూ.. దౌల్తాబాద్, సిరిపురం ప్రధాన రహదారి పెద్ద పెద్ద గుంతలతో పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారిందన్నారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, స్థానిక గ్రామాల ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రహదారి దుస్థితి కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, కొందరు ప్రాణాలు కోల్పోగా మరికొందరు గాయాలపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి రహదారి నిర్మాణానికి చొరవ తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్, రోడ్లు భవనాల శాఖ అధికారులు తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన గుంతలకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. తాత్కాలిక మరమ్మతులతో పాటు శాశ్వత పరిష్కారంగా నూతన రహదారిని మంజూరు చేసి నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అధికారులు ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దేవులపల్లి మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు నల్లోల్ల మొగులయ్య, కొండగళ్ల దుర్గయ్య, కొండగళ్ల శ్రీధర్, మహంకాళి, మహమ్మద్ ఆసిఫ్, ఎం.డి. ఈషా, నల్లోల్ల కుమార్, ప్రవీణ్‌తో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు, హత్నూర గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎంఈఓ హరిచందర్



క్రైం మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పోచమ్మ తల్లి ఆలయ పునర్ ప్రారంభోత్సవంలో భాగంగా ఎంఈఓ హరిచందర్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని సాల్వులతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆశీస్సులు గ్రామంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని పాడిపంటలు కుటుంబాలు సుఖశాంతులతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దశరథ్, రవీందర్, కుల్కచర్ల గ్రామ సర్పంచ్ జోగు వెంకటయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు తుప్పల అశోక్ కుమార్, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సాలేటి రవి కుమార్, నాగని ఆంజనేయులు, సాలేటి చిన్నయ్య, కొమ్ము శ్రీనివాస్, జెటిగల్ల వెంకటయ్య, నాగని వెంకట్ రాములు, నాగని బిచ్చయ్య కర్రె నరసింహులు, దొమ్ము వెంకటయ్య దొమ్మబాబు, ఇడిగళ్ళ శ్రీనివాస్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.



రామప్ప దేవాలయంను సందర్శించిన ఫ్రాన్స్ దేశస్తుడు

వెంకటాపూర్(రామప్ప), క్రైమ్ మిర్రర్, అక్టోబర్ 18: మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని ఆదివారం ఫ్రాన్స్ దేశానికీ చెందిన పిలిప్స్ గ్రాండీన్ దేశా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్, స్టేట్ గైడ్ శశి, ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. . అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ బోట్లలో బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు దశరథ్, శ్రీకాంత్, బద్రు, అరుణ్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఖానాపూర్‌లో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): నార్సింగి సర్కిల్ పరిధిలోని ఖానాపూర్‌లో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను మహిళలు, స్థానికులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సవాల్లో పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పూజించి, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఖానాపూర్‌లో సందడి నెలకొంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడుతున్నాయని స్థానికులు పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మ సంబరాలతో ఖానాపూర్ పూల పండుగ శోభను సంతరించుకుంది.

పటాన్‌చెరులో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

ఎమ్మెల్యే జీఎంఆర్ ఆధ్వర్యంలో సాకి చెరువు కట్టపై పూల పండుగ

పోటెత్తిన మహిళలు, జానపద గీతాలు, రచ్చ రవి బృందం ప్రదర్శనలతో హోరెత్తిన వేడుకలు

విజేతలకు రూ.50 వేల నగదు బహుమతులు, పట్టు చీరల ప్రదానం

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 18: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెబుతూ పటాన్‌చెరులో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సాకి చెరువు కట్టపై నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు వేలాదిమంది మహిళలు తరలివచ్చారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, జానపద గీతాలు, సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో సాకి చెరువు కట్ట పండుగ శోభను సంతరించుకుంది. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన సంబరాలు రాత్రి 11 గంటల వరకు ఆరు గంటలపాటు ఉత్సాహంగా కొనసాగాయి. ప్రముఖ గాయకుల బృందాలు ఆలపించిన బతుకమ్మ పాటలకు మహిళలు లయబద్ధంగా నృత్యాలు చేస్తూ వేడుకల్లో సందడి చేశారు. పటాన్‌చెరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావడంతో సాకి చెరువు కట్ట జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రకృతిని ప్రేమిస్తూ, పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి, రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాల గొప్పతనానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, ఆదరణతో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడం తనకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ముఖ్యంగా పటాన్‌చెరు ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలను జీవితాంతం మరువలేనని, ప్రజలకు తమ కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని భావోద్వేగంగా పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తూ ప్రజల సంతోషాల్లో భాగస్వాములవుతున్నామని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను





భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఇలాంటి వేడుకలను కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ప్రముఖ నటుడు, హాస్యకళాకారుడు రచ్చ రవి నేతృత్వంలోని బృందం నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. వినోదభరిత కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. కాజిపల్లి భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ పాటలు, జానపద సంగీత కార్యక్రమాలతో ప్రాంగణమంతా సందడిగా మారింది. మహిళల్లో సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన ఉత్తమ బతుకమ్మల పోటీల్లో విజేతలకు నగదు బహుమతులతో పాటు పట్టు చీరలను అందజేశారు. ప్రథమ బహుమతి రూ.20,000 నగదు, పట్టు చీర. ద్వితీయ బహుమతి రూ.15,000 నగదు, పట్టు చీర. తృతీయ బహుమతి రూ.10,000 నగదు, పట్టు చీర.



15 మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులతో పాటు పట్టు చీరలు.

బహుమతుల ప్రదానంతో మహిళల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను అలంకరించి తీసుకొచ్చిన మహిళలను నిర్వాహకులు అభినందించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, ఆయన కుమార్తె, కోడలు, మనుమరాళ్లు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. కుటుంబ సభ్యులు సంప్రదాయ వేడుకల్లో పాల్గొనడంతో మహిళల్లో మరింత ఉత్సాహం నెలకొంది.పూల పరిమళాలు, బతుకమ్మ పాటల మాధుర్యం, మహిళల ఆటపాటలు, జానపద కళాకారుల ప్రదర్శనలతో సాకి చెరువు కట్ట తెలంగాణ సంస్కృతి వైభవానికి వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సద్దుల బతుకమ్మ సంబరాల ద్వారా పటాన్‌చెరు మరోసారి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పింది.


ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

కుల్కచర్ల మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అప్పుడే మనసును ప్రశాంతంగా నిలుపుకోగలమని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తాండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సూచించారు. దసరా నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కుల్కచర్ల గ్రామ సర్పంచ్ వారు వాళ్ళ అంజిలయ్య, పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ఆదివారం శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నీ పునర్నిర్మాణంలో భాగంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన కొరకు గ్రామ పెద్దలు సుంకిరెడ్డి ప్రేమ్ ప్రకాష్ రెడ్డి అలాగే గ్రామ పెద్దల సహకారంతో కనివిని ఎరుగని రీతిలో పోచమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించుకోవడం శుభసూచకమని నిర్వాహకులకు అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని వారు సూచించారు.

ఆలయ పునర్నిర్మాణ కొరకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణము కొరకు కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు తాండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి 51,116/-విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ భరత్ కుమార్ కు అందజేయడం జరిగింది. అమ్మవారి ఆశీస్సులు కుల్కచర్ల మండల ప్రజలపై ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద రావు, జిల్లా అధ్యక్షులు యు రమేష్ కుమార్, టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ వెంకటయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్, మిట్ట పరమేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కుల్కచర్ల మండల అధ్యక్షులు సేరి రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ వార్వల్ల అంజిలయ్య, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సౌమ్య వెంకట్రాంరెడ్డి, దిశా కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బృంగి హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గాది మహిపాల్, సీనియర్ నాయకులు చాపల గూడెం సర్పంచ్ స్వప్న గోపాల్, కృష్ణారెడ్డి రవీంద్ర రెడ్డి కుల్కచర్ల గ్రామ ఉపసర్పంచ్ విజయ్ కుమార్, శివని ఎల్లయ్య, శివుని వెంకటయ్య, దండు వెంకటయ్య అమ్మవారి మాల ఆదరణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బంజారా జాతి నాయకుడు అమరుడు దాస్యానాయక్ విగ్ర ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యేలు టిఆర్ఆర్ బిఎంఆర్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం దాసన తండాలో బంజారా జాతి నాయకుడు కీర్తిశేషులు అమరుడు శ్రీ నేనావత్ దాస్యానాయక్ విగ్రహాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నాయకులతో కలిసి ప్రారంభించారు. దాస్య నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ, దాస్య నాయక్ బ్రతికి ఉన్న రోజుల్లో బంజారా జాతి గురించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని వారి జ్ఞాపకాలను స్మరించుకోవడానికి విగ్రహావిష్కరణ చేసుకోవడం వారి కుటుంబ సభ్యులకు శుభపరిణామమని వారు సూచించారు. అనంతరం నిర్వాహకులు దాస్య నాయక్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేలను శాలువాతో సంప్రదాయ పద్ధతులలో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బొలుసని భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, సీటీవో రామచందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, ఎంఈఓ హరిచందర్, సర్పంచులు దాస్య నాయక్ తాండ సర్పంచ్ నేనావత్ కవిత రాజు, చంద్రభూపాల్, అడ్వకేట్ నర్సింలు, కామన్ పల్లి సర్పంచ్ మోర వెంకటయ్య, గడ్డం వెంకటయ్య, మాజీ సర్పంచ్ శంకర్, శివరాం నాయక్, గంతే ప్రవీణ్ కుమార్, భరత్ కుమార్, చెరువు ముందలి తండా సర్పంచ్ జర్పుల రవిందర్, తులసి రామ్, రాంపూర్ సర్పంచ్ చెక్కల తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే రాములు, నరసింహ నాయక్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



గండిపేటక్రైమ్ మిర్రర్: అనారోగ్యంతో రోడ్డుపై అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తుతెలియని వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మృతుడి వివరాలు తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 9, 2026న మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో దుర్గానగర్‌లోని టీవీఎస్ షోరూమ్ సమీపంలో సుమారు 45 నుంచి 50 ఏళ్ల వయస్సు కలిగిన గుర్తుతెలియని వ్యక్తి అనారోగ్యంతో పడి ఉన్నట్లు డయల్ 100కు సమాచారం అందింది. వెంటనే స్పందించిన బ్లూ కోల్ట్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, 108 అంబులెన్స్ ద్వారా అతడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న సదరు వ్యక్తి అక్టోబర్ 14న రాత్రి 11.40 గంటల సమయంలో మృతి చెందినట్లు ఆసుపత్రి యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించింది. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం పరీక్షల నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుడు మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సమీప ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై నివసించే యాచకుడిగా ప్రాథమికంగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. అయితే, అతడి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్, 8712680419, దర్యాప్తు అధికారి, ఎస్ఐ సీహెచ్. రవి 8712572086 మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు లేదా అతడి వివరాలు తెలిసిన వారు పై నంబర్లకు సమాచారం అందించాలని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు విజ్ఞప్తి చేశారు.

గండిపేట శ్రీ గండమ్మ ఆలయంలో వైభవంగా దుర్గాష్టమి వేడుకలు

శాస్త్రోక్తంగా చండీయాగం, శతచండీ పారాయణం..


అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): గండిపేటలోని చారిత్రాత్మక ప్రసిద్ధ శ్రీ గండమ్మ అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, హోమాలు, చండీయాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఉదయం నుంచే భక్తుల రాకతో కిటకిటలాడగా, వేదమంత్రాల ఘోషతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. దుర్గాష్టమి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారిని దుర్గాదేవి రూపంలో విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని లోకకల్యాణం, కుటుంబాల శ్రేయస్సు, ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రార్థించారు. ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్, చంద్రశేఖర్, రాజశేఖర్ శర్మ, బాలకృష్ణ నేతృత్వంలో వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. లోకకల్యాణం, ప్రజల రక్షణను కాంక్షిస్తూ ప్రత్యేక హోమాలు, శతచండీ పారాయణం, చండీయాగాన్ని అత్యంత నిష్ఠతో నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, సహస్రనామార్చనలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ సాగిన ఈ పూజా కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేశాయి. అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఈ వేడుకల్లో ఆలయ ఈఓ జలంధర్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవీ శరన్నవరాత్రుల్లో దుర్గాష్టమికి ఎంతో విశిష్టత ఉందని తెలిపారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు సజావుగా దర్శనం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. దుర్గాష్టమి వేడుకలతో శ్రీ గండమ్మ ఆలయం భక్తి, ఆధ్యాత్మిక శోభతో అలరారింది.

ఇప్పాయిపల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్




క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఆదివారం మహిళలు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. ఈ కార్యక్రమానికి కుల్కచర్ల ఉమ్మడి మండలాల ఎస్సై రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్న హిందూ ఉత్సవ కమిటీ సభ్యులకు, మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రకృతి ఆరాధనకు సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎర్రం పోటీ మల్లేష్, ఉపసర్పంచ్ వడ్డే లక్ష్మమ్మ వెంకటయ్య, మాజీ సర్పంచ్ అనురాధ బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గుండుమల్ల సంధ్య ఆనంద్, మాలి పద్మ రఘుగౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రంపల్లి.నర్సింలు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గాదె రామయ్య, మల్లయ్య, బాలయ్య, విజయ్ కుమార్, శంకర్, యాదయ్య, అంజనేయులు, శివకుమార్, గ్రామ పెద్దలు, యువజన సంఘ సభ్యులు, యువకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 సోమవారం 19-10-2026

స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ఎనిమిదో రోజు ధైర్యలక్ష్మీ అలంకరణలో అమ్మవారి దర్శనం.. శాస్త్రోక్తంగా నారసింహ ఇష్టి.. ఆధ్యాత్మిక శోభ నడుమ బతుకమ్మ సంబరాలు







గండిపేట(క్రైమ్ మిర్రర్): ముచ్చింతల్‌లోని స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు ఆదివారం అమ్మవారు ధైర్యలక్ష్మీ అలంకరణలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ధైర్యం, ఆత్మవిశ్వాసం, విజయానికి ప్రతీకగా భావించే ధైర్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. భక్తుల రాకతో ముచ్చింతల్ క్షేత్రం భక్తిమయంగా మారింది.

శాస్త్రోక్తంగా నారసింహ ఇష్టి...

శరన్నవరాత్రుల పవిత్ర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నారసింహ ఇష్టి కార్యక్రమాన్ని అత్యంత నిష్ఠతో, శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితులు, రుత్విక్కుల మంత్రోచ్ఛారణలు, వేదమంత్రాల నడుమ జరిగిన ఈ విశేష పూజా కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. యజ్ఞ సంబంధిత ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు పవిత్ర వాతావరణాన్ని సంతరించుకున్నాయి. అమ్మవారి నామస్మరణతో ముచ్చింతల్ క్షేత్రం మార్మోగింది.

సంప్రదాయబద్ధంగా బతుకమ్మ సంబరాలు...

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలను కూడా ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ రకాల పుష్పాలతో ఆకర్షణీయంగా అలంకరించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పూజిస్తూ, ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఒకవైపు అమ్మవారి విశేష అలంకరణలు, మరోవైపు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు, ఇంకోవైపు బతుకమ్మ పాటలతో స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణం భక్తి, ఆధ్యాత్మికత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా కళకళలాడింది. శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించగా, బతుకమ్మ సంబరాలు మహిళల్లో ఉత్సాహాన్ని నింపాయి.



బృందావన్ కాలనీలో పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

రూ.23.20 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బృందావన్ కాలనీలో తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థ మెరుగుదల లక్ష్యంగా రూ.23.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బృందావన్ కాలనీలో వాటర్ బోర్డు ఆధ్వర్యంలో 450 ఎంఎం వ్యాసం కలిగిన పైప్‌లైన్ నిర్మాణ పనులను చేపట్టనున్నారు. ఈ పనులు పూర్తయితే స్థానికంగా నీటి సరఫరా, మురుగునీటి పారుదలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి దోహదపడతాయని అధికారులు, స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కాలనీల్లో తాగునీరు, డ్రైనేజీ వంటి సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడితే స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వాటర్ బోర్డు అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలి

నార్సింగ్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో

ఛలో హైదరాబాద్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



గండిపేట(క్రైమ్ మిర్రర్): కార్మికులకు కనీస వేతనం రూ.26,000గా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఈ నెల 25, 26 తేదీల్లో నిర్వహించనున్న ఛలో ఇందిరా పార్క్ -- ఛలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్సింగ్ నెమలి నగర్‌లో ఆవిష్కరించారు. పుల్లారావు అధ్యక్షతన, సీఐటీయూ సీనియర్ నాయకుడు మేకల అశోక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకు, కనీస వేతనాల పెంపునకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత వేతనాలు కార్మికుల కుటుంబాల అవసరాలను తీర్చడానికి సరిపోవడం లేదని పేర్కొన్నారు. కార్మికులకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు కనీస వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం 2026 మే 30న కనీస వేతనాల సవరణకు సంబంధించి జీఓ ఎంఎస్ నంబర్ 6ను గెజిట్‌లో ప్రకటించిందని, ఈ సవరించిన వేతనాలు జూన్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపిందని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. మూడు జోన్లుగా విభజించి రూ.14,000 నుంచి రూ.20,000 మధ్య వేతనాలను నిర్ణయించినప్పటికీ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఈ మొత్తం సరిపోదని అభిప్రాయపడ్డారు. కార్మిక సంఘాల డిమాండ్ ప్రకారం కనీస వేతనాన్ని రూ.42,000కు పెంచాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో నార్సింగ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తక్షణ డిమాండ్‌గా కనీస వేతనం రూ.26,000గా నిర్ణయించాలని నాయకులు స్పష్టం చేశారు. కనీస వేతనాల సవరణలో గతంలోనూ దీర్ఘకాల జాప్యం జరిగిందని సీఐటీయూ నాయకులు గుర్తుచేశారు. 2005 నుంచి 2012 మధ్య మాత్రమే వేతనాలను సవరించారని, ఆ తర్వాత కార్మికులకు తగిన న్యాయం జరగలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వేతనాల సవరణ కోసం సలహా మండళ్లను నియమించినప్పటికీ, కార్మికుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ హక్కుల సాధన కోసం పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గండిపేట మండల ట్రాన్స్‌పోర్ట్ రంగం యూనియన్ కార్యదర్శి జి. నగేష్ గౌడ్‌తో పాటు సీఐటీయూ సభ్యులు నాగేశ్వరరావు, రామాంజనేయులు, సావిత్రి, దుర్గా, జగన్ గౌడ్, శ్రీనివాస్, కృష్ణ, దీపు, రాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

మైలార్ దేవ్ పల్లి పల్లె చెరువు ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

సీసీ రోడ్ల పనుల పరిశీలన.. ప్రజా సమస్యల పరిష్కారానికి హామీ



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ తెలిపారు. మైలార్‌దేవ్‌పల్లి పల్లె చెరువు లోని కట్టమైసమ్మ ఆలయాన్ని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయానికి వచ్చే భక్తులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే.. సంబంధిత అధికారులతో పాటు దేవాలయ కమిటీ సభ్యులతో మాట్లాడి పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్లు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రేమ్ గౌడ్ తన దృష్టికి తీసుకువచ్చినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. రాజకీయ విమర్శలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ సహకరించాలని కోరారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు వాటి పరిష్కారానికి సహకరించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి, వాటిని పూర్తిచేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులకు, స్థానిక నివాసితులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ధనుంజయ, యూత్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, కళ్లెం లక్ష్మారెడ్డి , అనిల్, శ్రీనివాస్ గౌడ్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



బంగారు మైసమ్మ ఆలయంలో బతుకమ్మ సంబరాలు

కుటుంబ సమేతంగా పాల్గొన్న బీఆర్ఎస్ యువనేత అన్నెపు ప్రభు ముదిరాజ్

గండిపేట్ : (క్రైమ్ మిర్రర్): శంషాబాద్ ఊట్పల్లిలోని వెంకటేశ్వర కాలనీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ యువనేత అన్నెపు ప్రభు ముదిరాజ్ కుటుంబ సమేతంగా పాల్గొని బతుకమ్మ సంబరాల్లో సందడి చేశారు. ఈ సందర్భంగా అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. పూల పండుగ బతుకమ్మ మహిళల ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంటా సంతోషాన్ని, సిరిసంపదలను నింపాలని ఆకాంక్షించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ పండుగలను ఐక్యంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, కుంబోజు నరసింహాచారి, నవీన్ చారి, లడ్డు ప్రవీణ్ చారితో పాటు వెంకటేశ్వర కాలనీ వాసులు పాల్గొన్నారు.



దుర్గామాత మండపాలను సందర్శించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లిలో ప్రత్యేక పూజలు..

జాగారం కార్యక్రమాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత

గండిపేట్‌క్రైమ్ మిర్రర్: రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి శనివారం రాత్రి వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత పూజా మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ బొడ్రాయి వద్ద శ్రీ నవదుర్గ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని కార్తీక్ రెడ్డి సందర్శించారు. అక్కడ లక్ష్మీ ప్రసన్న ఎస్ఎల్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో వివిధ అమ్మవారి మండపాల వద్ద నిర్వహించిన జాగారం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు కార్తీక్ రెడ్డికి శాలువాలతో ఘన స్వాగతం పలికి, అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గామాతను ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం అందుబాటులో ఉంటున్న పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని డివిజన్‌కు ఆహ్వానించి అమ్మవారి పూజా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ శ్రేణులు, డివిజన్ ప్రజలు సమష్టిగా కృషి చేస్తూ దేవీ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారని కొనియాడారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యతను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. వివిధ మండపాల వద్ద కార్తీక్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థించారు. ఉత్సవ మండపాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆయా ప్రాంతాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలాన్ సుభాష్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, నోముల రాము యాదవ్, మైసీ రెడ్డి, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, కొంపల్లి జగదీష్ నేత, కాటేదాన్ డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షుడు ఉప్పల్ శ్రీను, భాస్కర్ నేత, మల్లేష్ నేత, చిరంజీవి, రవీందర్ యాదవ్, కుమారస్వామి, రామకృష్ణ, శివ, నరేష్, జగన్ ముదిరాజ్, శేఖర్, మధు చారి, జగదీష్ అగర్వాల్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ట్యాంక్ బండ్‌పై వైభవంగా బతుకమ్మ కార్నివాల్







విశేషంగా తరలివచ్చిన ప్రజలు

హైదరాబాద్,క్రైమ్ మిర్రర్: తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలు--2026లో భాగంగా, బతుకమ్మ పండుగ చివరి రోజైన సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) ఆధ్వర్యంలో ఆదివారం ట్యాంక్ బండ్‌పై నిర్వహించిన 'బతుకమ్మ కార్నివాల్'కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. తెలంగాణ రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయాలు, పండుగ వైభవాన్ని ప్రతిబింబిస్తూ ట్యాంక్ బండ్ పరిసరాలు పండుగ శోభతో సందడిగా మారాయి. ఈ వేడుకల్లో అద్భుతంగా రూపొందించిన తేలియాడే బతుకమ్మ, ప్రత్యేక ఇతివృత్తాలతో కూడిన కళా ప్రదర్శనలు, ఫొటో బూత్‌లు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సందర్శకులు ఈ ప్రదర్శనలను ఆస్వాదిస్తూ ఫొటోలు దిగి ఆనందం వ్యక్తం చేశారు. ట్యాంక్ బండ్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బతుకమ్మ ఘాట్లను అందంగా అలంకరించడంతో పాటు భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా వేడుకల్లో పాల్గొనేలా హెచ్ఎండిఏ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తెలంగాణ సంప్రదాయ కళారూపాలను ప్రదర్శించగా, చేనేత వస్త్రాలు, హస్తకళలు, ఆహార పదార్థాల స్టాళ్లు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను భారీ ఎల్ఈడీ తెరలపై ప్రదర్శించారు. ప్రజల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో బతుకమ్మ కార్నివాల్ అత్యంత వైభవంగా విజయవంతమైంది.





ఆట,పాటలతో ఘనంగా సద్దుల బతుకమ్మ

గండిపేట : క్రైమ్ మిర్రర్: రాజేంద్రనగర్ జోన్ పరిధిలో రంగు రంగుల పూలతో మహిళలు, యువతులు ఎంతో ఇష్టంగా పేర్చిన బతుకమ్మలు కనువిందు చేశాయి. తెలంగాణ సంస్కృతికి అందం పట్టేలా సిద్దమైన మహిళా లోకం సద్దుల బతుక్క వేడుకలు వైభవంగా నిర్వహించారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బస్తీలు, కాలనీలు తీరొక్క పూవ్వులతో ఏర్పాటు చేసిన బతుక్కమ్మలు కన్నుల పండుగను చేశాయి. మార్కండేయనగర్, బాబురెడ్డినగర్, కాటేదాన్, లక్ష్మీగూడ, మైలార్ దేవ్ పల్లి, పద్మశాలిపురం, సాయి కాలనీ, గగన్ పహాడ్, శివరాంపల్లి, ప్రశాంత్ కాలనీ, భవానీ కాలనీ, ప్రేమావతిపేట్, రాజేంద్రనగర్, బుద్వేల్, టీచర్స్ కాలనీ, ఉప్పర్‌పల్లి, హైదర్ గూడ, లక్ష్మీనగర్ కాలనీ, అత్తాపూర్, రాంబాగ్ తదితర ప్రాంతాలు అందమైన బతుకమ్మల చూట్టు మహిళలు, యువతులు బతుకమ్మ... బతుకమ్మ ఊయాలో... తీరొక్క పూవేసి ఊయాలో తదితర పాటలు, ఆటలతో సందడిగా మారాయి.



రాజ్య తండాలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో : ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం రాజ్య తండా గ్రామంలో బోనాలు సద్దుల బతుకమ్మ వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగలో భాగంగా ఎనిమిదవ రోజు దుర్గాదేవి అవతారంలో అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు ఎత్తుకుని ఆట పాటలు నృత్యాలతో ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. సాయంత్రం మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ బద్ధంగా సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాటలు పాడుతూ బతుకమ్మల చుట్టూ ఆడిపాడి పండుగ సందడిని నెలకొల్పారు. సద్దుల బతుకమ్మ కార్యక్రమానికి అమ్మపాలెం సర్పంచ్ గాలిబ్ పాషా కూడా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు పుష్పావతి-నాగేశ్వరరావు గ్రామ పెద్దలు బానోతు వెంకన్న నాగేశ్వరరావు మహిళలు తేజావత్ విజయ భద్రతో పాటు గ్రామ యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్థులందరి సహకారంతో బోనాలు సద్దుల బతుకమ్మ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు వద్ద పూల బతుకమ్మ సందడి

కూకట్‌పల్లి, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) : బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లిలోని ఐడీఎల్ చెరువు వద్ద నిర్వహించిన ఈ వేడుకల్లో పూలతో భారీ బతుకమ్మను ఏర్పాటు చేసి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. వేడుకలకు విచ్చేసిన భక్తులు, ప్రజలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్, బాదం మిల్క్‌అందజేశారు. పండుగకు హాజరైన వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అజయ్ రాయుడు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని బసంతి ఫౌండేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ ప్రజల్లో ఐక్యత, సోదరభావం పెంపొందించడమే ఇటువంటి వేడుకల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.



చండూరులో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



చండూరు,క్రైమ్ మిర్రర్ఃు చండూరు మున్సిపాలిటీలో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వాగు ఒడ్డున బతుకమ్మ సంబరాలకు మున్సిపల్ ఛైర్మన్ డా.కోడి శ్రీనివాసులు, వైస్ ఛైర్మన్ భూతరాజు దధశరథ, కమిషనర్ మల్లేషం, పాలక వర్గం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి తాగునీటిని వసతిని కల్పించారు. ఛైర్మన్ డా.కోడి శ్రీనివాసులు, వైస్ ఛైర్మన్ భూతరాజు దశరథ, పాలకవర్గం ఉత్సవాల్లో ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ఎస్పై శివకుమార్ వాగు ఒడ్డుతో పాటు పలు చోట్లలలో జరుగుతున్న బతుమ్మ ఉత్సవాలను సందర్శించి పర్యవేక్షించారు.

బతుకమ్మల నిమజ్జనం కోసం ఖమ్మం తెలంగాణ భవన్‌లో కృత్రిమ కోనేరు ఏర్పాటు...

మహిళల సౌకర్యార్థం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ప్రత్యేక ఏర్పాటు...



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడంతో పాటు, పండుగ ముగింపు సందర్భంగా బతుకమ్మలను సులభంగా నిమజ్జనం చేసుకునేందుకు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆలోచనతో పార్టీ కార్యాలయ ఆవరణలో కృత్రిమ కోనేరు ఏర్పాటు చేశారు.

మహిళల సౌకర్యమే లక్ష్యంగా ప్రత్యేక ఏర్పాటుతెలంగాణ భవన్‌లో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు పెద్ద సంఖ్యలో మహిళలు తమ బతుకమ్మలతో హాజరై సంబరాల్లో పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో చివరి రోజు వేడుకల అనంతరం మహిళలు తమ బతుకమ్మలను స్వయంగా నిమజ్జనం చేసుకునేందుకు వీలుగా కృత్రిమ కోనేరు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నిర్ణయించారు. ఇందులో భాగంగా పార్టీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేకంగా కోనేరు నిర్మాణ పనులు చేపట్టారు....

నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా చర్యలు....

బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు నిమజ్జనం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తెలంగాణ భవన్‌లోనే సౌకర్యవంతంగా నిమజ్జనం చేసుకునేలా ఈ ఏర్పాట్లు చేశారు. నీటి కొరత నేపథ్యంలో నిమజ్జనానికి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ కృత్రిమ కోనేరు ఏర్పాటు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం కోనేరు ఏర్పాటు పనులు పూర్తికావడంతో మహిళలకు నిమజ్జన సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.ఈ సందర్భంగా తమ సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా కృత్రిమ కోనేరు ఏర్పాటు చేయడంపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బతుకమ్మలను సులభంగా నిమజ్జనం చేసుకునేందుకు అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌ను మహిళలు కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు....

సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యం...

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో వేడుకలు నిర్వహించే మహిళలకు చివరి రోజు నిమజ్జనం కూడా సౌకర్యవంతంగా ఉండేలా తెలంగాణ భవన్‌లో చేపట్టిన ఈ ఏర్పాటు ప్రాధాన్యం సంతరించుకుంది. మహిళల భాగస్వామ్యంతో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడంతో పాటు, నిమజ్జనానికి అవసరమైన సదుపాయం కల్పించడం పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు...

ఐక్యతతో పండుగలు జరుపుకోవాలి

దుర్గాపూజ, సద్దుల బతుకమ్మ సంబరాల్లో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

రూ.40 కోట్లతో క్యాతనపల్లి పురపాలకంలో మౌలిక వసతులు

ప్రజా ప్రభుత్వం వచ్చాకే సింగరేణికి కొత్త గని సాధించాం



మంచిర్యాల అక్టోబర్ 18 (ప్రజలందరూ): కులమతాలకు అతీతంగా ఐక్యతతో పండుగలు జరుపుకోవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. పండుగలు సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు: ఆదివారం మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి పురపాలక పరిధిలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, డీసీసీ నాయకుడు రఘునాథ్‌లతో కలిసి మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మహిళలకు ప్రత్యేక గుర్తింపునిచ్చే ఈ పండుగను జిల్లావ్యాప్తంగా ప్రజలు ఉత్సాహంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. రామకృష్ణాపూర్‌లో మహిళలు, చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను వైభవంగా నిర్వహించారని పేర్కొన్నారు9.

రూ.40 కోట్లతో అభివృద్ధి పనులు: మహిళల సౌకర్యార్థం రామకృష్ణాపూర్‌లో నూతనంగా నిర్మించిన బతుకమ్మ ఘాట్‌తోపాటు సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను మంత్రి ప్రారంభించారు. అమృత్ 2.0 పథకం కింద రూ.40 కోట్లతో పురపాలక పరిధిలోని ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీటి నల్లా కనెక్షన్లు, సీసీ రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వివరించారు.

ప్రజా ప్రభుత్వం వచ్చాకే కొత్త గని: గత పదేళ్లలో సింగరేణికి కొత్త గని మంజూరు కాలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక చొరవతో అటవీ అనుమతులు సాధించి కొత్త గనిని తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. కార్మికుల కష్టంతో అభివృద్ధి చెందుతున్న సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

నీరు, విద్యుత్తును పొదుపుగా వాడాలి: ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతాంగానికి మేలు జరిగేలా విస్తారంగా వర్షాలు కురవాలని దుర్గామాతను ప్రార్థించినట్లు చెప్పారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు తాగునీరు, విద్యుత్తును పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

పండుగలు సామరస్యానికి ప్రతీకలు: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని కులాలు, మతాల ప్రజలు కలిసికట్టుగా పండుగలు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

దుర్గ మాత సేవలో మంత్రి సతీమణి: కార్యక్రమంలో భాగంగా క్యాతనపల్లి పురపాలకంలోని ఐదో వార్డులో కొలువుదీరిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని మంత్రి సతీమణి గడ్డం సరోజ, కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సింగరేణి అధికారులు, నాయకులు, మహిళలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చండూరు మార్కండేయ ఆలయంలో శ్రీదుర్గా దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

ఇక్కత్ పట్టు చీరెను సమర్పించిన మాస్టర్ వీవర్ చెరుపల్లి అంజయ్య-యాదమ్మ దంపతులు



చండూరు,క్రైమ్ మిర్రర్ఃు చండూరు మార్కండేయ ఆలయంలో జరుగుతున్న శ్రీ రాజరాజేశ్వరి మాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు ఆదివారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కర్తలు ఏశాల శివ-శాంతి దంపతులు. మాస్టర్ వీవర్ చెరుపల్లి అంజయ్య-యాదమ్మదంపతులు అమ్మవారికి ఇక్కత్ పట్టు చీరెను సమర్పించారు. సాయంత్రం ఆలయం ఎదుట బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అన్నదాన వితరణకు సహకరించిన వారు చెరుపల్లి భిక్షమయ్య-శోభ దంపతులు, వారి కుమార్తె డా. హరిణి. కంకణదారులకు అన్నప్రసాద దాత కర్నాటి విద్యాసాగర్-కరుణశ్రీ దంపతులు. నిత్య పులిహోర దాత జూలూరు కృష్ణయ్య-పద్మ దంతపులు. ఇక్కత్ చీరల దాతలు గంజి యాదగిరి-యశోద,జూలూరు ఆంజనేయులు-పద్మ, జూలూరు శ్రీనివాసులు-సునీత, చిలుకూరి శ్రీనివాసులు-రాధిక, పగిడిమర్రి శ్రీనివాసులు-జయలక్ష్మి, చిలుకూరి నర్సింహ్మ-లక్ష్మమ్మ, చెరపల్లి అంజయ్య-యాదమ్మ, కలిమికొండ మహేష్-గిరిజ, పద్మావతి హాండ్లూమ్స్(యేశాల హరీష్.నవరాత్రిలలో నిత్యపూల దండల దాతలు గుర్రం భిక్షమయ్య, కోమటి వీరేశం, అర్చక దాత పాల్వాయి స్రవంతిరెడ్డి,హోమ సామగ్రి దాత కోడి వెంకటేశం-కళమ్మ, పూజా సామాగ్రి దాత జూలూరు శేఖర్-వరలక్ష్మి, అమ్మవారికి నిత్య లడ్డూల దాతలు ఏలె శ్రీనివాసులు, కోడి శివశంకర్‌వస్తురూపేణ దాతలు కటకం రమేష్, ఏలె శ్రీనివాసులు, జూలూరు వెంకటేశం, పూజా కార్యక్రమంలో పాల్గొను భక్తులు ఉత్సవ కమిటీ వద్ద పేరు నమోదు చేసుకోవాలని ఆలయ ఛైర్మన్ రావిరాల నగేష్ తెలిపారు. అలాగే అమ్మవారి చీరల వేలం పాటలో ఆసక్తి గల భక్తులు తమ పేరును ఫోన్ నెం. 9985041123, 8885440002, 9885751117, 8142246328లకు సంప్రదించాలని తెలిపారు.


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 సోమవారం 19-10-2026


భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

నవరాత్రి ఉత్సవాలు, యజ్ఞహోమాలు, అన్నదాన కార్యక్రమాలు

పాల్గొన్న బీజేపీ నాయకుడు ఈర్ల రాజు ముదిరాజ్

కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 18: అమీన్‌పూర్ మండల పరిధిలోని అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలు, దుర్గామాత పూజలు, యజ్ఞహోమ కార్యక్రమాల్లో బీజేపీ బీరంగూడ డివిజన్ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ కాలనీల్లో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో మమేకమయ్యారు. అదే విధంగా తన స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి సద్దుల బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. గండిగూడ గ్రామంలో సత్యనారాయణ ముదిరాజ్, దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఈర్ల రాజు ముదిరాజ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అన్నదానం మానవత్వానికి ప్రతీక అని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. గండిగూడ కాలనీలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొట్టి గారి రాజు ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, వారి మిత్రులు నిర్వహించిన దుర్గామాత పూజలు, యజ్ఞహోమ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సనాతన ధర్మ సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని అన్నారు. కిష్టారెడ్డిపేటలోని దుర్గా నగర్ కాలనీలో నిర్వహించిన దుర్గామాత పూజల్లో ఈర్ల రాజు ముదిరాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఇదే ప్రాంతంలో బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు శాంతిదేవి కుటుంబంలో నిర్వహించిన చిన్నారుల ధోతి--శారీ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలకమని పేర్కొన్నారు. తన స్వగృహంలో వివిధ రకాల రంగురంగుల పూలతో పెద్ద బతుకమ్మను పేర్చి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, రాష్ట్ర సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను చాటిచెబుతాయని ఈర్ల రాజు ముదిరాజ్ పేర్కొన్నారు. దుర్గామాత ఆరాధన స్త్రీశక్తికి, ధైర్యానికి, ధర్మ విజయానికి ప్రతీక అని అన్నారు. భక్తితో పాటు సేవాభావాన్ని అలవరచుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలోని ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు మహేష్ పటేల్ ముదిరాజ్, మున్నె రాములు ముదిరాజ్, బాలరాజు ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేష్ ముదిరాజ్, జీతయ్య ముదిరాజ్, బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల రాకేష్ గుప్తా, ఈర్ల భాస్కర్ ముదిరాజ్, భైరవ్, నాగరాజ్, శ్రీనివాస్, కల్వకుంట్ల రాకేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, భవానీ మాలధారులు, బీజేపీ కార్యకర్తలు, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.



మార్కండేయ నగర్‌లో వైభవంగా

సద్దుల బతుకమ్మ వేడుకలు

శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద వెల్ఫేర్ అసోసియేషన్ ప్రత్యేక ఏర్పాట్లు






గండిపేట్,క్రైమ్ మిర్రర్: అత్తాపూర్ సర్కిల్, కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో పూల పండుగ సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వీడెం రమేష్ ఆధ్వర్యంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకల కోసం విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. తెలంగాణ ఆత్మగౌరవానికి, సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను కాలనీలోని మహిళలు, యువతులు, చిన్నారులు అత్యంత కోలాహలంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేందుకు వీలుగా ఆలయ ప్రాంగణంలో అన్ని రకాల మౌలిక వసతులు మరియు ప్రత్యేక రక్షణ చర్యలను కల్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రకృతిని పూజించే విశిష్ట పండుగ బతుకమ్మ అని, కాలనీవాసులందరూ ఒకే చోట చేరి ఐక్యతతో పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా విద్యుత్ దీపాల అలంకరణ, మైక్ సిస్టమ్, తాగునీటి సదుపాయం మరియు బతుకమ్మ నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ అధ్యక్షుడు గద్దె కృష్ణ, సత్యసాయి పొదుపు సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, ముషం నరేష్, మామిడి శెట్టి శ్రీనివాస్, అవ్వారి పరమేష్,గంజి యాదగిరి,శిరందాస్ నరేందర్, కైరం కొండ శంకర్, గంజి విజయ్,నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట పవన్ కుమార్,మలేష్,రావుల నవీన్,వై. భాస్కర్, భానుచందర్,శివ,వెంకటేష్,లాలిప్, కాలనీ మహిళలు, చిన్నారులు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దుర్గామాత మండపాలను సందర్శించిన అసెంబ్లీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, కిస్మత్ పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్

అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

తోకల శ్రీనివాస్ రెడ్డి, నీరుడు శేఖర్ ముదిరాజ్



గండిపేట్‌క్రైమ్ మిర్రర్: కిస్మత్‌పూర్ 122వ డివిజన్ పరిధిలోని పలు దుర్గామాత మండపాలను బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్ ముదిరాజ్ సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం పలు మండపాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. దసరా నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో కిస్మత్‌పూర్ 122వ డివిజన్‌తో పాటు బండ్లగూడ జాగీర్ ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, గోపి గౌడ్, పవన్ సాయి, గణేష్, హర్షవర్ధన్ రెడ్డి, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి

అమ్మవారికి ప్రత్యేక పూజలు.. అన్నదాన కార్యక్రమంలో భాగస్వామ్యం






గండిపేట్‌క్రైమ్ మిర్రర్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో దేవీ నవరాత్రి, దసరా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీతో పాటు కాటేదాన్‌లోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లోనూ భాగస్వామ్యమయ్యారు. ఉత్సవ నిర్వాహకులు, స్థానిక నాయకులు ఆయనకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజల కుటుంబాల్లో ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ ప్రజల మధ్య ఐక్యతను, ఆప్యాయతను పెంపొందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బృందావన్ కాలనీ, కాటేదాన్‌లోని పలు అమ్మవారి మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుకుంటున్నారు. అన్నదాన కార్యక్రమాల ద్వారా భక్తులకు భోజన వసతి కల్పిస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్నారు. పండుగ వాతావరణంతో ఆయా కాలనీలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు అడికె జనార్దన్, రావుల భాస్కర్, శ్రీకాంత్ రెడ్డి, నర్సిరెడ్డి, రమేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, అడికె శివ, అంజమ్మ, రాజేష్, రవి, నిఖిల్, కార్తీక్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గాష్టమి సందర్భంగా ఆదిపరాశక్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మణికొండ డివిజన్‌లో ఆదిపరాశక్తి అమ్మవారిని పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. దుర్గాష్టమి సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దేవీ నవరాత్రుల వేడుకలతో మణికొండ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, విట్టల్ రెడ్డి, బాల్ రెడ్డితో పాటు మణికొండ డివిజన్‌కు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



శివాజీనగర్ సన్‌షైన్ స్కూల్ వద్ద ఘనంగా బతుకమ్మ సంబరాలు

చండూరు,క్రైమ్ మిర్రర్ఃచండూరు మున్సిపాలిటీలోని శివాజీనగర్ సన్‌షైన్ స్కూల్ వద్ద ఆదివారం సాయంత్రం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్ కోడి సుష్మవెంకన్నతో పాటు పలువురు మహిళలు బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. కౌన్సిలర్ కోడి సుష్మ తీసుకొచ్చిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

కేవీఎస్ ఫౌండేషన్ ఛైర్మన్ కర్నాటి విద్యాసాగర్ ప్రత్యేక పూజలు

చండూరు, క్రైమ్ మిర్రర్ఃచండూరులోని మార్కండేశ్వర ఆలయంలో జరుగుతున్న శ్రీ రాజరాజేశ్వరి మాత శరన్నవరాత్రి ఉత్సవాలను కేవీఎస్ ఫౌండేషన్ ఛైర్మన్, పద్మశాలీ సంఘం రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్ ఆదివరాత్రి సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరు సుఖశాంతులతో వర్ధిల్లాలి తెలిపారు. ఆలయం వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో లక్కీ డ్రా విజేత దేవులపల్లి రుత్వికకు ఆయన ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఈసందర్భంగా ఉత్సవ నిర్వాహకులు, పద్మశాలీ సంఘం నాయకులు, పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.